



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 9 జూలై 2025 15 పేజీలు




### స్థానిక ఎన్నికలకు పంచాయతీ పెట్టిస్తున్న

# బీసీ రిజర్వేషన్లు

- పార్లమెంట్ ఆమోదిస్తేనే రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు
- తెలంగాణ చేసిన చట్టాన్ని నేటికీ ఆమోదించని కేంద్రం
- స్థానిక ఎన్నికలు లేక నిలిచిన కేంద్ర ఆర్థిక సంఘం నిధులు



సూర్య, సెంటినరీ కాలనీ

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఎప్పుడు ఉంటుందనేది ఇంకా క్లారిటీ రాలేదు. లోకల్ పోరుకు సవాలక్ష అడ్డంకులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల పంచాయితీ ఇంకా తేలనేలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేయాలనే దీనిపై ప్రభుత్వం తర్జన భర్జన పడుతుంది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ అమలు చేయడానికి ఏ విధంగా కార్యాచరణ అమలు చేయాలనే దానిపై సమాలోచనలు జరుపుతున్నది. 2లో

## మోదీ కానుకగా 20 వేల సైకిళ్ల పంపిణీ

- కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల అందజేత
- సీఎస్సార్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ) ఫండ్స్ ద్వారా కొనుగోళ్లు
- అంబేద్కర్ స్టేడియంలో భారీగా ఏర్పాట్లు..
- హాజరుకానున్న కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఉన్నతాధికారులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ వేదికగా మరో మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులందరికీ రేపటి నుండి ఉచితంగా సైకిళ్లను అందించనున్నారు. మొత్తం 20 వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా(మిగతా 8లో)





ముంపు గ్రామాల సమస్యలకు

## శాశ్వత పరిష్కారం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య, వేములవాడ 2లో



మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు

## ప్రణాళిక బద్ధంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మంగళ వారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని చేగ్యాంలో డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలో మాస్ ప్లాంటేషన్ వన మహోత్సవంలో కార్య క్రమంలో పాల్గొన్నారు. చెగ్యాం గ్రామపంచాయతీలోని(మిగతా 2లో)



# స్థానిక ఎన్నికలకు పంచాయతీ పెట్టిస్తున్న బీసీ రిజర్వేషన్లు

సూర్య, సెంటినరీ కాలనీ

రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఎన్ని విధాలుగా అవకాశాలు ఉన్నాయో అన్నింటిని సర్కార్ పరిశీలిస్తుంది. అయితే, న్యాయ నిపుణులు, రిజర్వేషన్లపై అవగాహన ఉన్న వారంతా పార్లమెంట్ లో చట్ట సవరణ చేస్తే తప్ప రిజర్వేషన్లు 50 శాతానికి మించడానికి వీలు లేదని, అలా అయితేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యం అవుతుందని స్పష్టం చేస్తున్నారు.

**- పార్లమెంట్ లో చట్టం చేస్తే తప్పా:-**

బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం అవసరమైన సర్వేను నిర్వహించింది. అందుకు అనుగుణంగా అసెంబ్లీలో చట్టం కూడా చేశారు. కానీ, దాన్ని పార్లమెంట్ ఆమోదిస్తేనే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉంటుంది. అయితే, కేంద్రానికి బిల్లును పంపించిన ఇంతవరకు స్పందన లేదు. వారు పరోక్షంగా ఈ బిల్లును పరిగణలోకి తీసుకోబోమని చెప్పినట్లు సమాచారం. కేంద్రం నిర్వహించే కులగణనను లెక్కలోకి తీసుకుని మాత్రమే బీసీల రిజర్వేషన్ పై స్పందిస్తామనేది వారి వాదనగా ఉంది. రాష్ట్రం పంపించిన బిల్లును కేంద్రం తిరస్కరించలేదు. అదే సమయంలో ఆమోదించలేదు కూడా. దీంతో ప్రభుత్వం ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై న్యాయ నిపుణులతో చర్చిస్తుంది. సంప్రదింపులు జరుపుతున్నారు. న్యాయ నిపుణులు సైతం సుప్రీంకోర్టు చెప్పిన 50 శాతం రిజర్వేషన్లు దాటడానికి వీలులేదని, కేంద్రం పార్లమెంట్లో చట్టం చేస్తే తప్ప సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించడానికి లేదని స్పష్టం చేస్తున్నారు.

**- కోర్టులను ఆశ్రయిస్తే...**

ఒకవేళ తెలంగాణ ప్రభుత్వం రాజకీయపరంగా బీసీలకు రిజర్వేషన్ల కోసం జీవో జారీ చేసిన సుప్రీం ఆదేశాలను ఉల్లంఘించారని వెంటనే ఎవరైనా కోర్టుకు వెళితే ఆ జీవోను రద్దు చేసే ఆస్కారం ఉంటుందని గుర్తు చేస్తున్నారు. దీంతో ఏం చేయాలనే దానిపై అధికారులు, మరోవైపు అధికార పార్టీ నాయకులు, ముఖ్యులు చర్చలు జరుపుతున్నారు. మల్లగుల్లాలు పడుతున్నారు. ఎలా చేయాలని, ఏం చేయాలనే దానిపై తర్జన భర్జన పడుతున్నారు. అడ్వకేట్ జనరల్ అభిప్రాయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లుగా సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ముందున్న ప్రతిపాదనల్లో 42 శాతంపై జీవో జారీ చేసి ముందుకు వెళ్లాలని, లేకుంటే ప్రధాని అపాయింట్మెంట్ తీసుకుని అఖిలపక్షాన్ని కలిపించి.. ఇక ఏం చేసేది లేదని, రాజకీయంగా బీసీలకు సీట్లు ఇవ్వాలనే ఒక నిర్ణయం తీసుకోవాలని సూచనలు వచ్చిన ట్లుగా సమాచారం. జీవో జారీ చేస్తే దానికి గవర్నర్ ఆమోదిస్తారా? అనే సందేహాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. గవర్నర్ దగ్గరి నుంచే కేంద్రానికి వెళ్లిన అంశంపై ఆయన జీవోకు సంతకం చేస్తారా? అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా పార్లమెంట్ చట్టం చేస్తే తప్ప బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధ్యం కాదని సీనియర్ న్యాయ నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వమే ధైర్యం ఈ విషయాన్ని ప్రజలకు వివరిస్తే సరిపోతుందని వారు సలహా ఇచ్చినట్లు సమాచారం. అయితే, ఎన్నికలు ఆలస్యం కావడం ద్వారా రాజకీయ నాయకులు ఇక్కట్లు పాలవుతున్నారు. ఇప్పుడు, అప్పుడు అంటూ ఎన్నికలపై ప్రచారం జరగడంతో గ్రామ, మండల స్థాయి నాయకుల ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయని, ఎన్ని రోజులు ఇలా ఖర్చులను భరించాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే ఏదో ఒక నిర్ణయం తీసుకుంటే ప్రజలు, బీసీ వర్గాల నుంచి కొంత మద్దతు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. వాస్తవాలు తెలిసి నందున అంగీకరించే అవకాశం ఉందని అంటున్నారు. గత సంవత్సరం ఫిబ్రవరిలో సర్పంచులు, ఆ తర్వాత జూన్ లో జడ్పీ చైర్మన్లు, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుల పదవీకాలం ముగిసింది. ఈ ఏడాది జనవరిలో మున్సిపాలిటీల పాలక వర్గాల గడువు ముగిసింది. ఇలా రాష్ట్రంలో గ్రామీణ పట్టణ ప్రాంత స్థానిక సంస్థల గడువు ముగిసింది. వీటికి ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సుప్రీంకోర్టు సూచించిన విధంగా ట్రిపుల్ టెస్ట్ ను నిర్వహించింది.

**- నిలిచిపోయిన నిధులు...**

స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి ప్రతియేటా గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.1500 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తుంది. వీటి విడుదలతో కొంత వరకు గ్రామాల్లో కనీస అవస రాలకు నిధులు సరిపోయేవి. కానీ, పాలకవర్గాలు లేకపోవడంతో నిధుల విడుదలను ఆపేశారు. ఎన్నికలు నిర్వహిస్తేనే నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేస్తున్నారు. అదే సమయంలో గ్రామాల్లో అత్యవసర పనులకు తప్ప రెగ్యులర్ వర్క్స్ లకు నిధులు మంజూరు, ఖర్చు చేయాలంటూ పాలకవర్గాల ఆమోదం తప్పనిసరి. ఒకవేళ రాష్ట్రం నిధులు విడుదల చేసినా పాలకవర్గం ఆమోదంతోనే పనులు చేపట్టాల్సి ఉంటుంది. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచి పోయాయి. స్పెషల్ ఆఫీసర్ల పాలనలో కొనసాగుతున్నాయి.

**42 శాతం బీసీలకు రిజర్వేజన్స్ అమలయితే 60 వేల మంది ప్రజా ప్రతినిధులు అవుతారు.**

తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేజన్స్ అమలయితే సుమారు 60 వేల మందికి పైగా బిసి ప్రజాప్రతినిధులు ఎన్నికవుతారు. రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల గ్రామీణ జనాభా ఉంది. రాష్ట్రంలో 12749 సర్పంచులకు 5360 బీసీ సర్పంచులు అవుతారు. వార్డ్ మెంబర్ లు 1,25,000 మందికి 52500 బిసి వార్డ్ మెంబర్ లు, ఎంపిటిసిలు 5360 మందికి 2445 మంది ఎంపిటీసీలు, జడ్పీటీసీలు 538 మందికి 225 బిసి జెడ్పిటిసిలు అయ్యే అవకాశం ఉంది. కాగా ఈ అంశం సుప్రీం కోర్ట్ లో ఉండటంతో ఎటు తేలకుండా ఎన్నికలు ఆగిపోయాయని ప్రచారం జరుగుతుంది.

### 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా బీసీలకు అమలు చేయాలి:-

- నల్లవెల్లి శంకర్, పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్యాయం చేయవద్దు. ప్రభుత్వం కచ్చితంగా మాట ఇచ్చిన ప్రకారం 42% బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి. అప్పుడే రాష్ట్రంలో స్థానిక ఎన్నికలలో బీసీ ప్రజాప్రతినిధులకు న్యాయం జరుగుతుంది. లేనిపక్షంలో బీసీ సంఘాల పక్షన ఆందోళన చేస్తాం.

### రిజర్వేషన్లలో బీసీలకు మొండి చేయి వద్దు:-

-పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ సర్పంచ్, రత్నాపూర్.



బడుగు బలహీన వర్గాలైన బీసీలకు రిజర్వేషన్ల అమలులో అన్యాయం చేయవద్దు. తక్షణమే 42% బీసీ రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలలోకి పోవాలి. బీసీలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే ఈ రిజర్వేషన్లు తప్పనిసరి.

### బిసి డిక్లరేషన్ అమలు చేయకపోతే ఆందోళన

- బోనాల వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి, కమాన్ పూర్



కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలి. దీని ప్రకారం స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ కల్పించాలి. చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలి. బిసి ల కోసం వెనుకబడిన తరగతుల వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బిసి ల మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.

# మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

రైతు వేదిక దగ్గర దాదాపు10 ఎకరాల స్థలంలో మాస్ ప్లాంటేషన్ ప్రజలు స్కూల్ పిల్లలు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఒక్కొక్కరు ఒక మొక్క నాటడం జరిగింది. వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 47లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి శాఖ మొక్కలు నాటడం కొరకు స్థలాల ఎంపిక జూలై 30 వరకుపూర్తి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్, కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. 2 మీటర్ల ఎత్తు ఉండేటట్లు చూడాలన్నారు.అదేవిధంగా విద్యుత్ వైర్లు స్తంభాల కింద మొక్కలు నాటొద్దని అధికారులకు ఆదేశించారు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ , డి ఆర్ డి ఓ



రఘువరన్ డి సి ఓ మనోజ్ కుమార్ మండల్ ఇన్చార్జి ఎమ్మార్వో శేఖర్ ఎంపీడీవో శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- కొత్త సంవత్సరం లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మించాలి**

**- 76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి చర్యలు**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సూర్య, వేములవాడ

మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అగ్రహారం వద్ద గల శ్రీ ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇల్లు కట్టుకొని ఖాళీ ప్లాట్స్ ఉన్నవారికి స్పెషల్ కోటా కింద 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేశామని, వీటిలో వేములవాడ నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇప్పటికే పంపిణీ చేశామని, స్పెషల్ కోట కింద మిడ్ మానేరు నిర్వాసిత గ్రామాల ప్రజలకు నేడు 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, మరో 3 వేల ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పెండింగ్ విచారణలో ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలో మిగిలిన వారికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వేములవాడ అర్బన్ ప్రాంతంలోని ముంపు గ్రామాల రిజర్వాయర్ నిర్వాసితులకు తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితుల శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఆ దిశగా మనమంతా సంయుక్తంగా పని చేయాలని అన్నారు. భారత దేశంలో ఎక్కడ కూడా పేదలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఖర్చు చేయడం లేదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే పెద్ద ఎత్తున పేదలకు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. 76 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ప్రస్తుతం జరుగుతుందని అన్నారు. పేదలు చాలా కాలంగా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డుల జారీ చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు గజాల లోపు మాత్రమే నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే చెల్లింపు లలో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు.అమ్మ నాన్న చనిపోయిన కేసులలో పిల్లలకు ఆ ఇల్లు వచ్చేలా చూస్తామని అన్నారు. నేడు 847 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని, వీరు కొత్త సంవత్సరం లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఇతర ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, నాయకులు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బురద రోడ్డుతో ఇబ్బందులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్




వర్షాకాలం ప్రారంభం కావడంతో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పలు వార్డులు బురదమయం అవుతున్నాయి. మండల కేంద్రంలోని కిడీసీసీ బ్యాంకు నుండి ఎస్సీ కాలనీ వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం గుంతలమయం అయ్యి వర్షపు నీరు చేరి కాలనీవాసులు అటు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ ఇంటి ముందర నీటి నిల్వలు, బురదమయం కావడంతో బయటకు వెళ్లి రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వ్యాధుల కాలం నీటి నిల్వలతో దోమలు ఈగలు విజృంభించి రోగాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.మండల కేంద్రంలో ఇటువంటి రోడ్లు దర్శనం ఇవ్వడంతో ఆయా గ్రామాల నుండి మండల కేంద్రానికి వస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - వైఎస్సార్ కు ఘన నివాళి**

**సూర్య, వేములవాడ:2**

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రపదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దివంగత మహా నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు. అనాడు ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఉపయోగపడే  అనేక పథకాలను అందించారని, రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రిగా చేయాలనీ వారు సంకల్పించారు. వారిని నేను రాజకీయ గురువుగా వారు నన్ను ప్రియ శిష్యుడిగా భావించేవారని, 2005లో మన ప్రాంతంలో ఎత్తిపోతల పథకం కోసం అంకురార్పణ చేశారని గుర్తు చేసారు. మల్యాల గ్రామంలో ప్రజా పతం సభలో 1737 కోట్లతో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి




రుద్రంగి కలికొట చేరవు వరకు ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారని, వేములవాడ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 కోట్లతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అనాడు మల్యాల గ్రామంలో శంకుస్థాపనల జాతర చేశారన్నారు. ఆనాడే చందుర్తి చెరువు, ఫాజుల్ నగర్ రిజర్వాయర్, రుద్రంగి నాగారం రిజర్వాయర్, పూర్తిచేయడం జరిగిందని, వేములవాడలో 9 కోట్లతో ఎంఎండీ నుండి నాంపల్లి వరకూ నీరు అందించారన్నారు. రాజన్న భక్తులకు వేములవాడ ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చూశారని,మన ప్రాంతంలో ఏకకాలంలో నాలుగు జూనియర్ కళాశాల మంజూరు చేశారన్నారు. అగ్రహారం లో సైన్స్ వింగ్ లు కార్పస్ ఫండ్ లేకున్నా ఏర్పాట్లు చేశారని,మన ప్రాంతంలో ఆనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు.వారు అందించిన సహకారం మరువలేనిదని, ఎందరో పేద కుటుంబాలకు అనెక పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, అరోగ్య శ్రీ,108 అంబులెన్స్ వంటి ఎన్నో చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలను అమలు చేశారని, రైతులకు ఉచిత విద్యుత్,కోనుగోలుకేంద్రాలు ప్రారంభిం చారన్నారు.వారి బాటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరకాల కోరిక రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడే లక్ష్యంగా పని చేయాలన్నారు. వారు ఎక్కడ ఉన్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన నేత వైఎస్ ఆర్

**- ఘనంగా వైఎస్ ఆర్ జయంతి వేడుకలు - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య, గంభీరావుపేట**

ప్రజల గుండెల్లో నిలిచిన నేత, సంక్షేమం అభివృ ద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి  అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ పేర్కొన్నారు. మంగ ళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్   చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజల కోసం పనిచేసే సంక్షేమ కార్యక్రమాలను చేసి చూపించిన ఘనత వైఎస్ ఆర్ దే నని, ఆరోగ్యశ్రీ, 108, అంబులెన్స్ 104 ఆరోగ్య



వాహన సేవలు విద్యార్థులకు ఫీజు రియంబ ర్స్మెంట్ విద్య వైద్యం కొరకు పెద్దపీట వేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆరోగ్య శ్రీ పథకం దేశానికే ఆదర్శం అని, 2003లో వైయస్సార్ చేసిన పాదయాత్రలో భాగంగా రాష్ట్ర ప్రజల కష్టసుఖాలను నేరుగా తెలుసుకుని 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు కల్పించిన గొప్ప నాయకుడు వైఎస్ ఆర్ అని అన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య, సోషల్ మీడియా గౌరీ శంకర్,  పాక్స్ డైరెక్టర్ మల్యాల రాజ్వీర్, ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, నాయకులు నుశ్రుతుల్లా, బంగ్లా రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్,మల్లయ్య యాదవ్ యెశాల వెంకటి బంటు ప్రసాద్ లక్కం నాంపల్లి, బాబు, ఎగదండి మహేష్,టేకుమల్ల ప్రవీణ్ లక్ష్మణ్ తదీతరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్**

**సూర్య, వేములవాడ:5**




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న పేద జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం లాయక్ పాషా, మహమ్మద్ రఫీలు మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా ఎన్నుకొని జీవనాన్ని కొనసాగిస్తున్న ప్రసాద్ అకాల మరణం జర్నలిస్టులోకానికి తీరని లోటన్నారు. మృతుడు ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం, టీవీ9 యాజమాన్యం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. నిలువ నీడలేని ప్రసాద్ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ ద్వారా తక్షణమే లక్ష రూపాయల సహాయం, మృతుడి భార్యకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. మృతుడి కుటుంబానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అల్లం నారాయణ, మారుతి సాగర్ ల ఆధ్వర్యంలో అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ఉపాధ్యక్షులు రేగుల రాము, సయ్యద్ అలీ ,టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, పాశం భాస్కర్ రెడ్డి,లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాళి బోనాలు

**- శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**

**సూర్య, గంభీరావుపేట**



మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగు తోంది.గంభీరావుపేట మండల కేంద్రంలో ఆషాడ మాసాన్ని పురస్కరిం చుకుని శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి బోనాల పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి  మహిళలు నెత్తిన బోనంతో ఊరేగింపుగా వెళ్లి మహంకాళి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. డప్పు చప్పుళ్ళ మధ్య శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు యువకుల కేరింతల మధ్య  మహిళలు, పెద్దలు చిన్నారులు ఆలయానికి  చేరుకొని వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలతో ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘ నాయకులు, సభ్యులు యువకులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**




ప్రజలందరూ చట్టాలపై అవగా హన కలిగి ఉండాల ని సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక జైస్వాల్ పిలుపుని చ్చారు  మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని 19వ వార్డు లోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్  పాల్గొని చట్టాలపై అవగాహన కల్పిం చారు. గృహహింస తోపాటు మహిళలు ఎదుర్కొంటున్న అనేక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ.జ్యోతి, అడ్వకేట్లు గెంట్యాల భూమేష్, తిరుపతి, అనుష, అరుణ, అలేఖ్య లతోపాటు 19వ వార్డు మాజీ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, ఆర్పిలు జి.జ్యోతి, డి.అనుష, టి.కావ్య వార్డు మహిళలు  పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య  బోయినపల్లి**



మండలంలోని మల్కాపూర్ గ్రామంలో మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కోరేపు రమేష్ కు అందజేశారు. మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కోరేపు నరేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి నజీర్, గడ్డమీది ప్రశాంత్ కొండ మల్లయ్య తదితరులు ఉన్నారు.

## జాగృతి మండల సమైక్య సమావేశం..

**సూర్య బోయినపల్లి**



జాగృతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిర మహిళ శక్తి సంబరాలు, ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశము లో ఏపిఎం జయసుధ మాట్లాడు తూ సంఘాల పనితీరు అభివృద్ధి పై చర్చించారు .వివో ఏలకు పలు సూచనలు చేశారు. ఇందిరా మహిళ శక్తి సంబరాలలో ప్రతి గ్రామంలో సంఘ సభ్యులకు సంఘాల అభివృద్ధిపై వివరించాలని సూచించారు. మండల సమైఖ్య అధ్యక్షురాలు ,  వివో ఏ లు, డి పి యం ప్రవీణ్ , ఏపీఎం శ్రీనివాస్ , సిసి  లు మహిపాల్, లక్ష్మణ్ ,పరశురాములు, పురుషోత్తం, ఎస్ ఎన్ మేనేజర్, ఎం ఎస్ ఏ కవిత పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**


ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం భవన నిర్మాణ పనులను పెండింగ్ పనులు ఉన్నట్లయితే వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభం పల్లి, కిషన్రావుపేట్ గ్రామాలలో నేషనల్ హెల్త్ మిషన్, ఎన్ హెచ్ ఎం ఒక భవనంకు నిధులు 20 లక్షల నిధులతో నూతన నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం భవనంలను



పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ 20 లక్షల నిధులతో ప్లంబింగ్,వాటర్ ట్యాబ్,డోర్స్,వాష్ రూమ్ పెండింగ్ ఉన్నట్లయితే పూర్తి చేసుకోవాలని వారం రోజుల లోపు ఇనాగరేషన్ ఓపెనింగ్ చేసిన కొరకు పూర్తి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశం చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఈ పి ఆర్ ఓ లక్ష్మణరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, పిడి హౌసింగ్ ప్రసాద్, తహసిల్దార్ శేఖర్ ఎంపీడీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబురాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయంలో మంగళవారం రూరల్, అర్బన్ మండలాల అన్నపూర్ణ, అక్షర మండల సమాఖ్యల ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత పాల్గొని మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో మహిళ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం బృహత్తరమైన పథకాలను ప్రవేశ పెడుతూ మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీ సుకెళ్తున్న సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతు ందని అన్నారు. రెండు మండలాల్లో ఆయా గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు, యూనిట్ల విజయవంతం గా చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆయా మహిళా సంఘాల సభ్యులు వారి విజయా లను సభ్యులు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనిట్ లు నిర్వహిస్తున్న సభ్యులను శాలువా, జ్ఞాపి కలతో ఘనంగా సన్మానించడం జరిగింది. సెర్ప్ ద్వారా ఇంకా మిగిలి పోయిన మహిళలను, కిషోర బాలికలను, వృద్ధ మహిళలను, దివ్యంగులను నాలుగు రకాలుగా సంఘాలు చేయాలని, ఇందుకోసం సిబ్బంది, గ్రామ సమాఖ్య సభ్యులు కృషి చేయాలనీ అన్నారు. అంతకు ముందు సంబురాల ముఖ్య ఉద్దేశం, సమాఖ్యల ప్రగతి, భవిష్యత్తు ప్రణాళిక పై చర్చించడం జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా డిపియం. విజయభారతి, మండల ఎపియం వి. గంగాధర్,సిసి. లు పి. గంగారాం, పి. విద్యాసాగర్, జి. శ్రీనివాస్, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్స్ రాణి, సాహిత్య, రూరల్, అర్బన్ మండల సమాఖ్య ల అధ్యక్షురాళ్లు మారు. సత్తవ్వ, దేశవేని. గంగభవాని, కార్యదర్శులు శ్రీలత, జమున, కోశాధికార్లు కవిత, సుమలత అన్ని గ్రామల గ్రామ సంఘం అధ్యక్షురాళ్లు , సిబ్బంది పద్మ, సురేందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతల భవాని వేడుకలు

**సూర్య/రాయికల్**



రాయికల్ మండలంలోని వడ్డే లింగాపూర్, చింతలూరు,ధావన్ పల్లి,రాజ నగర్ గ్రామాల్లో బంజా రాల ఆరాధ్య దైవమైన శీతల భవాని మాత వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రతి ఏటా పెద్దపూసమ్ లో గిరిజన బంజారాలు ఈ పండగను జరుపుకుంటారు.ఈ సందర్భంగా గిరిజనులు పాడి పశువులు బాగుండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని,ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ దేవుని కొలుచుకుంటారు.ఈ సందర్భంగా గిరిజనులు తమ సాంప్రదాయ నృత్యాలతో,ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్,ఉప సర్పంచ్ ప్రభాకర్,నాయకులు భూక్యా గంగాధర్ నాయక్, జాటోత్ బాబురావు నాయక్, రెడ్డినాయక్,రాజు నాయక్,రామ్ లాల్, మోతిలాల్, రాజేశం, తిరుపతి,గంగాధర్,రమేష్, సుమన్,శేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కన్నవారిని చంపుతామంటున్న కొడుకు

**-ఎస్పీకి ఫిర్యాదు**

**సూర్య జగిత్యాల అర్బన్**



మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సురకంటి భూమ రెడ్డి,లక్ష్మీ అనే వృద్ధ తల్లిదండ్రులను కొడుకు లింగారెడ్డి,కోడలు పుష్పలత, మనుమడు రంజిత్ లు చంపు తామని బెదిరింపులకు గురిచేస్తు న్నారని మంగళవారం జిల్లా ఎస్పీకి,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సంఘానికి ఫిర్యాదు చేశారు.ఆ వినతిపత్రాల్లో తమ పేరు మీదున్న భూములను వారి పేరు మీద మార్చాలని,రైతు బంధు డబ్బులు వారికే ఇవ్వాలని తరచుగా కొట్టుతూ, చంపుతామని బెదిరింపులు చేస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరా రు.వీరి ఫిర్యాదు మేరకు కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో వృద్ధుల సంరక్షణ కింద కేసు దాఖలు చేశామని ,వేధింపులు మానక పోతే 3 మాసాల జైలు శిక్షతో పాటు జరిమానాకు వారు చట్ట ప్రకారం గురువు తారని సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి లు పేర్కొన్నారు.

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**-ఎనిమిది గంటల పని విధానంను కొనసాగించాలి**

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు**

**- జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కార్పొరేట్ పారిశ్రామి కవేత్తలకు కార్మికులను కట్టు బానిసగా చేసే కార్మిక శ్రమను దోచి పెట్టడానికి మోడీ 4 లేబర్ కోడ్లు అమలుకు పూనుకునే విధానానికి వ్యతిరేకంగా జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని అన్ని రంగాల కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపుని చ్చారు.మంగళవారం రోజున కోరుట్ల డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల చేత దేశవ్యాప్తంగా జరిగే జాతీయ సమ్మె వాల్ పోస్టర్ ని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని కేంద్ర జాతీయ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 9న జరిగే సమ్మెలో భాగంగా జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమాలు అన్ని వర్గాల కార్మికులు ఉద్యోగులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాలను ప్రతిఘటించాలని పేర్కొ న్నారు.ప్రధానంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు తో పాటు కనీస వేతనాల జీవోల ను సవరించి కార్మికులకు నెలకు 26,000 ల వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానత్వం ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అంగన్వాడి,ఆశ మధ్యాహ్న భోజనం వర్కర్స్ ను స్కీం వర్కర్స్ గా గుర్తించాలని సామాజిక భద్రతతో PF,ESI బీమా పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు తదితర డిమాండ్ల సాధనకు ఈ నెల 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మధ్యాహ్న భోజనం, అంగన్వాడి, బీడీ,హమాలి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చదువుతూనే మంచి గుర్తింపు లభిస్తుంది

**-లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రంజిత్**

**సూర్య/రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల్ మోడల్ స్కూల్, కాలేజీలో డిస్ట్రిక్ 320జి లయన్స్ క్లబ్ ఏర్పాటు అయి పది సంవత్సరాలు గడిచిన సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ సింహారాజు కోదండ రాములు పిలుపు మేరకు సోమవారం రోజున దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రంజిత్ కుమార్ న్యాయవాది ఆధ్వర్యంలో ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినులను ఘనంగా సన్మానించి, మెమొంటో తో సత్కరించడం జరిగింది.అలాగే ఇటిక్యాల్ ప్రైమరీ స్కూల్లో సుమారు 50 మంది విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొడుగం అంజిరెడ్డి, ఆదిరెడ్డి మండలోజు శ్రీనివాస్, కనపర్తి శ్రీనివాస్,విద్యాబోధన సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ సభ్యులే మహారాణులు

**-ఏపీఎం డి సమత**

**సూర్య పెగడపల్లి**



స్వశక్తి మహిళా సంఘ సభ్యులే మహారాణులని మహిళా సమైక్య మండలా ధికారి డి సమత పేర్కొన్నారు. మండల కేంద్ర ంలోని మండల జ్యోతి సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహి ళా శక్తి విజయోత్సవ సంబరా లు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీఎం మాట్లాడుతూ స్వశక్తి మహిళా సంఘ సభ్యుల ను మహారాణులుగా తీర్చిదిద్దడం, మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం, మహిళ సంఘాల ద్వారా స్వయం ఉపాధి కల్పించడం కోసం మహిళా రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. సంఘాలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘ విజయోత్సవ సంబరాలలో మండలంలోని పాలు సంఘాల మహిళలకు సన్మానం చేశారు. కార్యక్ర మంలో సీసీలు పిట్టల స్వామి, రవికుమార్, తిరుపతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు రూపకళ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 20న మంచిర్యాలలో జరిగే నేతకాని రాష్ట్ర స్థాయి

## ప్రతినిధుల మహాసభలను జయప్రదం చేయండి

**సూర్య బీర్పూర్**



రాష్ట్ర స్థాయి పర్యటనలో భాగంగా జగిత్యాల జిల్లా బీర్పూర్ లో నేతకాని మహార్ కార్యకర్తల మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య తిదిగా రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20న మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల హరిత ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు నేతకాని మహార్ కుల సంఘం రాష్ట్ర ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ మహాసభలలో అనేక సమస్యలపై చర్చించడం జరుగుతుందని కచ్చితం గా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్వార్థ ప్రయో జనాల కొరకు కాకుండా జాతీయ ప్రయోజనాల కొరకు కలిసికట్టుగా ప్రతి సమస్యను చర్చించి పోరాడటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేకుంటే స్థానిక ఎన్నికల్లో మా సత్తా చూపిస్తామని అన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర గనుల కార్మిక శాఖ మంత్రులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సుప్రీంకోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ అనేక మంది పాల్గొంటా రని కాబట్టి నేతకాని మోహర్ ఉద్యోగులు మహిళలు విద్యార్థులు యువకు లు జాతి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పార్టీలకు అతీతంగా పాల్గొ నాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మీసాల లింగం, దుర్గం శంకర్, గోపాల్, మీసాల చంద్రయ్య, రమేష్, మల్లయ్య, వెంకటేశ్, దుబ్బయ్య, వెంకయ్య, జేసి తదితరులు పాల్గొన్నారు.

# సత్వరమే కేసుల పరిష్కారం దిశగా పని చేయాలి

**- అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలి- బాధితులకు న్యాయం చేస్తారనే నమ్మకం కల్పించాలి**

**-రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండలంలో శాంతి భద్రతలు కాపాడుతూ, సత్వరమే కేసుల పరిష్కార దిశగా పని చేస్తూ బాధితులకు న్యాయం జరుగుతుందని నమ్మకం కల్పించేలా పనిచేయాలని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝ అన్నారు. మంగళవారం సిపి కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ తో పాటు సిబ్బంది పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీసు అధికారులు సిబ్బంది వివరాలు నిర్వహిస్తున్న పనితీరు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు ముఖ్యమైన ప్రదేశాలు ఈ ప్రాంతంలోని మావోయిస్టుల వారి



కుటుంబ వివరాలు పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని వాటిని ఏ విధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను పెండింగ్ కేసులు కోర్టు కేసులు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. 24 గంటలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కల్పించడం తోపాటు పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ బిట్లు పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సిపి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అదేవిధంగా కేసుల ఫైల్స్ పరిశీలించి పని తీరు బాగుందని ఎస్సై వెంకటేష్ తో పాటు సిబ్బందిని అభినందించారు. ఇదే విధమైన రీతిలో పనిచేస్తూ మండల ప్రజల శాంతి భద్ర తలు కాపాడుతూ కేసులు త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు. సీపీ వెంట పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఏసీపీ జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-సార్వత్రిక సమ్మె కు సీపీఐ మద్దతు**

**-సిపిఐ మండల కార్యదర్శి జూపాక రాంచందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కొరకు ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రామగిరి మండల సిపిఐ కార్యదర్శి జూపాక రాంచందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత వేగంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ , బ్రిటిష్ కాలం నాటి నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించి 4 లేబర్ కోడ్ లను రద్దు పరచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో మారుస్తూ కార్మికుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులను కట్టుబానిసలుగా చేసే ప్రయత్నాలు నరేంద్ర మోడీ సర్కార్ అవలంబిస్తోందని ఆయన విమర్శించారు. ఇట్టి సార్వత్రిక సమ్మె కు సీపీఐ మద్దతు తెలుపుతుందని కనుక రామగిరి మండల పరిధిలో ఉన్న సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు కేంద్ర కార్మిక సంఘాలు కలిసి ఇచ్చిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలం గుంజపడుగు గ్రామంలో కొప్పుల నర్సమ్మ ఇటివల మరణించగా మంగళ వారం నరసమ్మ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాసిపేట రాములు కు ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరుగగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏగోలపు శంకర్ గౌడ్,తగరం శంకర్ లాల్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

## రైలు రోకో విజయవంతం చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



భారత జాగృతి ఆధ్వర్యంలో ఈ 17న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించతల పెట్టిన రైలు రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి జిల్లా అధ్యక్షులు పెంట రాజేష్ కోరారు. పెద్దపల్లిలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచి, పార్లమెంటు లో బిల్లు ప్రవేశపెట్టాలని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఈ పోరాటం చేయనున్నట్లు తెలిపారు. 17న రైల్ రోకోలో జిల్లా జాగృతి నాయకులు, బీసీ నాయకు లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అద్దె సదానందం మాట్లాడుతూ రాజ్యాధికారం లక్ష్యంగా బీసీల అభ్యున్నతి కోసం ఈ పోరాటంలో కలిసి ప్రతీ ఒక్కరు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోల్సాని హారిక, బొల్లం భూమేష్, బొగ్గుల సాయి కృష్ణ, తోట హరీష్ గౌడ్, సకినాల ప్రతాప్, సలేంద్ర కొమురయ్య, నూనె శరత్, ఆకుల సాంబ శివరాజ్, సిద్ధ సతీష్, రమేష్, బొంకూరి ఐలయ్య, మాలిక్, శ్రీకర్, సునీల్, సన్నీ, తదితులు పాల్గొన్నారు. అనంతరం రైలు రోకో పోస్టర్లు విడుదల చేశారు.

## ఘనంగా వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహా నేత అభివృద్ధి ప్రధాత డా. వై.యస్. రాజశేఖ రరెడ్డి జయంతి సందర్భంగా 8వ కాలనీ లో మంగళవారం రోజున పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా YS చిత్ర పటానికి పువ్వుల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ. YS చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్ర మనికి ముఖ్యఅతిథిగా పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజి రెడ్డి , జక్కుల దామోదర్ ,సట్ల సదానందం, మార్కరాజు, దేవనపల్లి చక్రపాణి,హనుము రాములు,బండారు తిరుపతి, రేషవేణి కేశవులు, సారయ్య నాయక్,ఇరికి మహేష్, మెరుగు రాజేష్, తాటిపెల్లి దేవయ్య,పరకాల ప్రశాంత్,పూజారి రాకేష్,మేకల అజయ్,మోత్కుకు అవినాష్, మారం కుమార్,పాల్గొన్నారు.

## యాదవ చారిటబుల్ ట్రస్ట్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జీవాలకు ఉచిత మందుల పంపిణీ

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలో మంగళవారం యాదవ చారిటబుల్ ట్రస్ట్ పెద్దపల్లి ఆధ్వర్యంలో జీవాలకు ఉచిత మందుల పంపిణీ కార్యక్ర మాన్ని పశుసంవర్ధక శాఖ జిల్లా పశువైద్యాధికారి బి.శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోరులేని జీవాలకు ఉచిత మందుల శిబిరం పెట్టి మందులు అందించడం గొప్ప విషయమని జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు ట్రస్ట్ చేపట్టి ప్రజల మన్నలను పొందాలని కోరారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం,కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు పొట్టాల మల్లేశం,యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టామని, ఈ సంవత్సరం నుండి నోరులేని జీవాలకు కూడా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మొట్టమొదటి వైద్య శిబిరాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలను ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అజారుద్దీన్,గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వేల్పుల రామ్మూర్తి,యాదవ సంఘం అధ్యక్షులు దాడి కొమురయ్య, గ్రామ సంఘం అధ్యక్షులు కొమ్మ ఐలయ్య, గుంటి వెంకటి,మారం మల్లయ్య,కొమ్మ పర్వతాలు,గుంటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు, మేక మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామానికి చెందిన గిరవేన అజయ్ రెండు గొర్రెలు, ఒక మేక విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. తారుపల్లి శివారులోని నక్కల ఓర్రె సమీపములో విద్యుత్తు తెగి పడడంతో అటువైపు మేతకు వెళ్లిన రెండు గొర్రెలు, ఒక మేక వైరుకు తగలడంతో విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత గొర్రెల కాపరి అజయ్ తెలిపారు. చనిపోయిన వాటి విలువ సుమారు రూ 30 వేల వరకు ఉంటుందని అజయ్ వాపోయారు. మృతి చెందిన గొర్రెలను గమనించి అటుగా వెళుతున్న గొర్రెలను అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని లేనియెడల మిగతా గొర్రెలు మృత్యువాత పడేవని ప్రత్యక్ష స్థానికులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను సందర్శించిన బోర్డు పరిశీలకులు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలికులు ఉడిత్యాల రమణారావు సందర్శించారు. ఈ సందర్భంగా అయన విద్యార్థులతో మమేకమై, విద్య పట్ల ఆసక్తి పెంచుకోవాలని తద్వారా ఉన్నతమైన స్థితికి చేరుకోవచ్చని సూచించారు. ఇంటర్ బోర్డ్ డైరెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య (ఐఏఎస్ )విద్యార్థుల లో గల ప్రతిభను వెలికితీయడానికి వారిని రాబోయే IIT JEE,NEET, EAPCET,CLAT వంటి పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి ప్రసిద్ధ సంస్థలతో ఒప్పందం చేసుకొని ఈనెల 15వ తేదీ నుండి ఆన్లైన్ తరగతులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థులను ఆకర్షించే విధంగా పాఠ్యాంశాలు బోధించాలని అడ్మిషన్ల పెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ. డి. అనంతరామకృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# దిన దిన గండంగా ప్రధాన రహదారీ

## - ఆ దారీలో వెళ్లాలంటే ప్రయాణికులకు నరకయాతన

**సూర్య మంథని రూరల్**

మంథని మండలంలోని చిన్నఓదాల,గోపాల్ పూర్ గ్రామాలలోని ప్రజల ప్రయాణం నిత్యం ఒక గండంగా మారుతుంది.ప్రభుత్వాలు మారినా రోడ్ల పరిస్థితి పూర్తి ఆధ్వాన్నంగా తయారైంది. నేతలు మారిన ప్రజల రాతలు మారడం లేదు నాయకుల గొప్పలు తప్ప చేసిందేమీ లేదని గ్రామాల ప్రజలు వాపోతున్నారు.
చిన్నఓదాల,గోపాల్ పూర్ నుండి మంథని కి వెళ్లే రోడ్డు పూర్తి ఆధ్వానంగా మారడముతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గోపాల్ పూర్ నుండి రచ్చపల్లి వరకు దారి పొడవు గుంతల మయమే దాదాపు 11 కిలో మీటర్ల మేర ప్రయాణం కొనసాగాలంటే నరకమే రోడ్డు మరమ్మతులు చేపట్టక రోడ్డంతా పాడైపోయి గుంతలమయంగా మారింది.రోడ్డు ఏళ్లుగా మరమ్మతుకు నోచుకోర ఆధ్వానంగా తయారయింది.ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణ పనులు నోచుకోక ప్రజలు నిరాశకు గురవుతున్నారు.ప్రతి నిత్యం ఆయా వాహనాల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పరిస్థితి మరీ దారుణం.పిల్లలు ఇంటికి చేరుకునే వరకు తల్లిదండ్రుల ఆందోళన చెప్పారానిది.జిల్లల్లపల్లి, ఖమ్మంపల్లి,ధర్మారం గ్రామాల మీదుగా ప్రయాణికులు,ప్రజలు మంథని కి వెళ్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు,


వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

**- వేముల లక్ష్మణ్ , చిన్నఓదాల గ్రామం**



ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా నెలలు అవుతున్నా ప్రజల బాధలు పట్టించుకోవడం లేదు.ప్రజలు పడుతున్న ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.లేని పక్షంలో రోడ్లపై ధర్నా నిర్వహిస్తాం.

### వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**- మోతుకు సమ్మయ్య , చిన్నఓదాల గ్రామం**



పాఠశాల విద్యార్థులు విద్య కోసం మండల కేంద్రానికి వచ్చి విద్యానభ్య సిస్తుంటారు.ప్రమాదాల నుండి కాపాడాలంటే రోడ్ల వ్యవస్థ సక్రమంగా ఉండాలి.ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి.

## అంబులెన్స్ లలో ఆకస్మిక తనిఖీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్ లో ఉమ్మడి జిల్లా ప్రోగ్రామర్ జనార్ధన్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్ తో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు జిల్లాలోని 108 అత్యవసర సేవల అంబులెన్స్ లను, 102 అమ్మఒడి,1962,సంచార పశు వైద్యశాల, పార్థివ వాహనాల పనితీరును,సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిలిపి ఉన్న వాహనాల రికార్డులను,అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరును,సిబ్బంది పనితీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.వాహనాలు నడిపే పైలెట్లకు తగు సూచన లు,సలహాలను తెలియజేశారు.వాహనాలను ఈకో మోడ్ లో నడపాలని,వర్షాకాలం కావడంచే పైలట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ట్రాఫిక్ నిబంధనల ను తూచా తప్పకుండా పాటించాలని సమయాను కూలంగా వాహనాల సర్వీసింగ్ ను,కేఎంపిఎల్ ను మరింత మెరుగుపరచాలని సూచించారు. వాహనాల మరమ్మత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే జిల్లా మేనేజర్ కు తెలియజేసి పరిష్కరించుకోవాలని,క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించాలని సూచనలు చేశారు. 102 వాహనాలు గర్భిణీ స్త్రీలకు ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పెద్ది శ్రీనివాస్,జలగం సత్యసాగర్,వడ్నాల అనిల్ కుమార్,కొమిరిశెట్టి సతీష్,ప్రణయ్,1962 డాక్టర్ మనీషా,పారవీట్ ప్రవీణ్, కెప్టెన్ ద్యాగం నరేష్, హెల్పర్ ప్రశాంత్,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## సిపిఐ సీనియర్ నాయకుడు వేముల వెంకట్రాజం మృతి సిపిఐకి తీరని లోటు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్**

చిగురుమామిడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు, సిపిఐ సీనియర్ నాయకుడు వేముల వెంకట్రాజం అకాల మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ సంతాపం తెలిపారు.ఇందుర్తి గ్రామానికి చెందిన వెంకట్రాజం పార్టీకి అంకితభావంతో సేవలందించారని, సర్పంచ్, ఎంపీటీసీ, మండల పరిషత్ అధ్యక్షుడిగా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. ఇటీవలి సిపిఐ 24వ జిల్లా మహాసభల్లో జెండా ఆవిష్కరించిన ఆయన, చివరి వరకూ సిద్ధాంతానికి నిబద్ధుడిగా నిలిచారని పేర్కొన్నారు.వారి మృతి పట్ల సిపిఐ జిల్లా సమితి తరఫున సంతాపం ప్రకటిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎస్.ఎఫ్.డి ఆధ్వర్యంలో వృక్షమిత్ర అభ్యాన్

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం స్టూడెంట్ ఫర్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా వృక్షమిత్ర అభ్యాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎస్.ఎఫ్.డి స్టేట్ కో కన్వీనర్ రావణవేణి రోహిత్ నేతాజీ మాట్లాడుతూ... జాతీయ వాదసిద్ధాంతం కోసం జాతీయ పునర్నిర్మానంలో వారిని భాగం చేస్తూ కార్యకర్తలకు అండగా, తోడుగా ఉంటుందని అన్నారు. యశ్వంత్ రావు కేల్కర్ జి ఐదుగురితో ప్రారంభించిన ఏబివిపి ప్రస్తుతం లక్షలాదిమంది కార్యకర్తలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గోస్కుల అజయ్, కన్వీనర్ పెరుగు అభిలాష్, నగర సంయుక్త కార్యదర్శి వరికొల్లు రాజు, సిటి వైస్ ప్రెసిడెంట్ సిద్ధార్థ్, గౌతమ్, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ టీం సందర్శన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వీణవంక, ఎలబాక గ్రామంలలో స్వచ్ఛ సర్వేక్షన్ టీం మంగళవారం సందర్శించారు. గ్రామాలలోని క్షేత్రస్థాయిలో వాడలలో, ప్రభుత్వ పాఠశాలలో, అంగన్ వాడి కేంద్రాలలోని పరిసరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మేరుగు శ్రీధర్, ఎంపివో సురేందర్ కుమార్, జిల్లా భారత స్వచ్ఛ సర్వేక్షన్ సమన్వయ కర్త రమేష్, ఎంఐఎస్ వేణు, బృంద సభ్యులు రాణి, రజిత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో ప్లేస్ మెంట్ ప్రోగ్రాం

**సూర్య, వీణవంక**



బుధవారం ఉదయం 10 గంటలకి దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన పథకంలో భాగంగా వీణవంక మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతి, యువకులకు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ప్రోగ్రాం వీణవంక మండలం ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించబడునని అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ యొక్క విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ తీసుకొని వీణవంక మండల ఎంపిడివో కార్యాలయానికి బుధవారం ఉదయం 10 గంటలకి హాజరు కాగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని వీణవంక మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు.

## రాజకీయ ప్రేరేపిత సమ్మె కు బిఎం ఎస్ఆర్ఏ దూరం

**- రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్**

**సూర్య కరీంనగర్**



భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ బుధవారం రోజున జరిగే సమ్మె కు దూరంగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం రోజున ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎనమల్ల నరేష్ ని బి ఎం ఎస్ ఆర్ ఏ నాయకులు కలిసి మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి రేపు యధావిధిగా డాక్టర్ కాల్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ లను ప్రవేశపెట్టగా బి ఎం ఎస్ కార్మికుల సంక్షేమం కోసం రెండు కోడ్ లను స్వీకరించి, కార్మికులకు ఉపయోగం లేని రెండుఇంటిని వ్యతిరేకిస్తుందన్నారు. కానీ కొన్ని సంఘాలు గుడ్డిగా అన్ని కోడ్ లను వ్యతిరేకిస్తూ ఉన్నారు. కార్మికుల అభివృద్ధి కోసం బి ఎం ఎస్ ఎంత వరకు ఐన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాదాసు విక్రమ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటి లో సీటు సాధించిన ప్రగతి విద్యార్థిని మౌటం కీర్తన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన మౌటం కీర్తన 2025 -26 సంవత్సరానికి గాను రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ, బాసర ఐఐఐటి లో సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అబ్బూ కేశవరెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యకు దీటుగా గ్రామీణ ప్రాంతంలోని తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పాఠశాలకు గర్వకారణమని , ఐఐఐటీ లో సీటు సాధించిన కీర్తనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీర్తనను అభినందించారు.

## వైయస్ఆర్ జయంతి సందర్భంగా నాయకుల ఘన నివాళులు

**సూర్య కరీంనగర్**



మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పిసిసి ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వైయస్ఆర్ సేవలు అజరామరమని, రైతు, పేదల పక్షపాతిగా, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజల మన్ననలు పొందిన మహానాయకుడని నాయకులు గుర్తుచేశారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో ఆయన అమూల్య సేవలు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ముల్కల ప్రవీణ్, గడ్డం విలాస్ రెడ్డి, బత్తిని చంద్రయ్య గౌడ్, నూనె గోపాల్ రెడ్డి, చింతల కిషన్, వంగల విద్యాసాగర్, మాదాసు శ్రీనివాస్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ డిఈ మల్లారెడ్డి కి సన్మానం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల డిఈ గా పదవి విరమణ చేసిన కట్కూరు మల్లారెడ్డికి మంగళవారం హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, వాకర్స్ అసోసియేషన్ లు సన్మానించాయి. ఈ సందర్భంగా మల్లారెడ్డి చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు, చొల్లేటి కిషన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ ప్రధాన కార్యదర్శి మతిన్, వేల్పుల రత్నం, కొన్ని రాజిరెడ్డి, పలకల ఈశ్వర్ రెడ్డి, భీమగోని సురేష్, గోవర్ధన్, డిష్ రమేష్, చింత శ్రీనివాస్, మైకేల్, మోహన్ రావు, కనకాల భగవాన్ రెడ్డి, సమ్మయ్య, సొల్లు సారయ్య, పోతుల సంజీవ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో సమూల మార్పులు తేవడమే కాకుండా విద్యారంగంలో అనేక సంచలనాత్మక ఫలితాలు సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తునందిస్తూ విద్యా ప్రపంచానికి మార్గదర్శకులుగా ఉంటున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు - స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు - కార్యకర్తలు - అభిమానులు స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత.. వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ





కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి వివిధ కార్యక్రమాలలో వారు పాల్గొని తెలిపారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తెలంగాణ చౌక్లో జిల్లా యువజన కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో భారీ కేకు ఏర్పాటుచేసి కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో అంధుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం పండ్లు ,చాక్లెట్ల పంపిణీ చేశారు. NSUI వారి ఆధ్వర్యంలో నగర శివారులోని ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్లో అన్నదానం నిర్వహించారు. బీసీ విద్యార్థి సంఘం వారి ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువజన సంఘాల వారి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. నగరంలోని వివిధ కాలనీలలో సైతం కాలనీవాసులు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను చాలా గొప్పగా నిర్వహించారు.




## శ్రీ సరస్వతీ శిశుమందిర్, కరీంనగర్ లో గోరింటాకు మహోత్సవం


**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్ లో ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవం వైభవంగా, ఎంతో ఉత్సాహభరితం గా నిర్వహించబడింది. మాతాజీలు, మహిళా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంప్రదాయానికి ప్రాధాన్యతనిస్తూ, భారతీయ సంస్కృతి అందాల్ని ప్రతిబింబించే విధంగా గోరింటాకు అలంకారాలు ఆకర్షణగా నిలిచాయి. గోరింటాకు పండుగ కార్యక్రమం ు సాంప్రదాయం, సౌందర్యం, సమూహం అన్నింటినీ ఏకత్రపరిచే ఒక సానుకూలమైన సంబరంగా నిలిచింది అని ప్రిన్సిపాల్ రాజమౌళి తెలిపారు. ఈకార్యక్రమం లో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**సూర్య జమ్మికుంట**




జమ్మికుంట గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశం మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా జరిపారు వై ఎస్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఆయన చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ మాట్లాడుతూ వైయస్ఆర్ సేవలు మరువలేనివి అని ప్రజాసేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిక్కర్సైన నేతల్లో అగ్రగన్యులని అన్నారు ఉచిత విద్య వైద్యం అందించి పేదలకు దేవుడిగా మారాడని రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి రైతు బాంధవుడు కీర్తి పొందాడని జలయజ్ఞం చేపట్టి అపర భగీరథుడు గా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట సప్న పూదరి శివకుమార్ గౌడ్ ఎండి సలీం పిట్టల రమేష్ పాతకాల అనిల్ దొడ్డే నవీన్ ఆడెపు కిరణ్ పిడుగు భాగ్యలక్ష్మి యువజన కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు పంజాల అజయ్ గౌడ్ రాజకుమార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి అడ్లూరి లక్ష్మన్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు

**సూర్య కరీంనగర్**



హైదరాబాద్ లోని బంజారా హిల్స్ మినిస్టర్ క్వాటర్స్ లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. జిల్లాలోని ముస్లిం మైనారిటీ లా సంక్షేమం అభివృద్ధి లోన్స్ స్కాలర్ షిప్స్ మొదలగు గురుంచి చెప్పడం జరిగింది. అందులకు వారు సానుకూలంగా స్పందించినారు కలిసినవారిలో పెద్దపల్లి మైనారిటీ చైర్మన్ ఎస్కె అక్బర్ అలీ కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్ కుంభం రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## APFC Panel వినియోగంపై HT కన్స్యూమర్లకు అవగాహన

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో HT కన్స్యూమర్లతో జరిగిన సమావేశంలో జిల్లా పర్యవేక్షక ఇంజనీరు మేక రమేష్ బాబు మాట్లాడుతూ, విద్యుత్ వినియోగం, బిల్లులో తగ్గింపుతో పాటు పరికరాల పనితీరును మెరుగుపరచడంలో APFC (Automatic Power Factor Control) Panel ఉపయుక్తమని తెలిపారు. దీని ద్వారా విద్యుత్ వినియోగంలో ఆదా,బిల్లు తగ్గింపు,పరికరాల జీవిత కాలం పెంపు,లైన్ లోలెస్ తగ్గింపు,స్వయంచాలక ఆపరేషన్,పునరాయనాల నుండి మినహాయింపు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో DEలు ఉపేందర్, రాజం లక్ష్మారెడ్డి, ఎస్ఐఓ రాజేంద్రప్రసాద్, ADE శ్రీనివాసరెడ్డి, సుధీర్, శ్రీనివాస్, టెక్ కన్స్యూమర్లు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి గుండు దోసకాయల మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గా భవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా మంగళ వారం శ్రీదుర్గా భవానీ అమ్మవారిని గుండు దోసకాయల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఇందిర మహిళా శక్తి సంబరాలు

**సూర్య చొప్పదండి**



ఇందిర మహిళా శక్తి సంబరాలు చొప్పద ండిలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు మండల సమాఖ్యలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సౌమ్య, ఏపీఎం నర్మద సన్మానం చేసారు. మండలంలోని కుర్మపల్లిలో అత్యధి కంగా వరిధాన్యం కొనుగోలు చేసినందుకు కమిటీ మెంబెర్ అయిన అపర్ణ ను సన్మానించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా రెవెల్లి పాఠశాల లో 5లక్షల ద్వారా పాఠశాల కమిటి మెంబర్ అయిన సునన్యను పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని సన్మానించారు. అలాగే స్కూల్ యూనిఫామ్ లు అత్యధికంగా కుట్టించనందుకు గాను భూపాల పట్నంలో లావణ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్డిఓ రవికుమార్, డీపీఎం వేణుగోపాల్, ఏపీఎం లు నర్మద,రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా, పేకాటలపై కఠిన చర్యలు

**-కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీసులు ఇసుక అక్రమ రవాణా, పేక ముక్కలాటలపై కఠినంగా వ్యవహరిస్తున్నట్టు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. గతంలో చేగూర్తి శివారులో వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేసిన కాశిపాక అర్జున్ (దుర్శేడ్), విలాసాగరం శేఖర్ (నల్లగుంటపల్లి) పై బైండ్ ఓవర్ చేసి, తిరిగి చట్ట వ్యతిరేక చర్యలు చేస్తే రూ.1 లక్ష జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. అలాగే, పేక ముక్కలాట ఆడుతూ పట్టుబడ్డ ఎనిమిది మంది (ఇరుకుల్ల, దుర్శేడ్ గ్రామాలవారు) పై కూడా తహసీల్దార్ సమక్షంలో బైండ్ ఓవర్ చేశారు. ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలు వదిలిపెట్టబోమని, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న సుమన్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పోచంపల్లి ఆదర్శ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సుమన్ కుమార్ డాక్టరేట్ పొందారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి కి చెందిన సుమన్ కుమార్ తన కృషి పట్టుదలతో కాకతీయ యూనివర్సిటీలో గణిత శాఖలో Ph.D డాక్టరేట్ పూర్తి చేశారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం సోమవారం జరిగింది. తెలంగాణ, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సుమన్ కుమార్ ని పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గుండ్లపల్లి-గన్నేరువరం రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలి

**- కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పణ**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ డిపో నుంచి గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి, అన్నాజ్ పల్లి, మైలారం మీదుగా గన్నేరువరం వరకు నడిచే ఆర్టీసీ బస్సు అనివార్య కారణాలతో రద్దు చేసినట్లు, విద్యార్థులు, మహిళలు, రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బస్సు సేవలు వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి బిజెపి రాష్ట్ర నాయకులు సోల్లు అజయ్ వర్మ వినతిపత్రం సమర్పించారు. అలాగే గుండ్లపల్లి నుంచి గన్నేరువరం వరకు డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయాలని, తీవ్రంగా దెబ్బతిన్న ఈ మార్గంలో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం, గాయాలు చోటు చేసుకు న్నాయని పేర్కొన్నారు. ఈ వినతిపత్ర సమర్పణలో బిజెపి రాష్ట్ర నేతలు, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు సోల్లు అజయ్ వర్మ, గుంటుక శంకర్, పుల్లెల రాము, సామ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మోదీ కానుకగా 20 వేల సైకిళ్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకున్నారు. ఈ మేరకు బ్రాండెడ్ సైకిల్ కంపెనీకి ఆర్డర్ కూడా ఇచ్చారు. సీఎస్సార్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ) ఫండ్స్ ను చెల్లించి ఈ మొత్తం సైకిళ్లను కొనుగోలు చేశారు. ఒక ప్రజా ప్రతినిధి తన నియోజకవర్గ పరిధిలో 20 వేల సైకిళ్లను పంపిణీ చేయడం ఇప్పటి వరకు ఎక్కడా జరగలేదు. ఆ క్రెడిట్ బండి సంజయ్ కే దక్కబోతోంది. ఈ సైకిళ్ల పంపిణీ ప్రారంభ కార్యక్రమానికి కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం వేదిక కాబోతోంది. ఇందుకోసం స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుత కరీంనగర్ టౌన్ లో టెన్త్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు బండి సంజయ్ రేపు ఉదయం 11 గంటలకు తన చేతుల మీదుగా సైకిళ్లను అందజేయబోతున్నారు. మొత్తం 21 స్టాల్స్ ను ఏర్పాటు చేసి రంగు రంగుల బెలూన్లు, షామియానాలతో వాటిని అందంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంసహా పలువురు ఉన్నతాధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు హాజరుకానున్నారు. మరోవైపు ప్రతి విద్యార్థికి ఈ సైకిల్ ను అందించాలనే ఉద్దేశంతో సైకిళ్ల పంపిణీ బాధ్యతను జిల్లా కలెక్టర్ కు అప్పగించారు. కలెక్టర్ ద్వారా డీఈఓ, ఎంఈవో స్కూళ్ల వారీగా ఎంత మంది విద్యార్థులున్నారనే జాబితాను సిద్ధం చేసిన అధికారులు ఆ మేరకు సైకిళ్లను ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. నెల రోజుల్లో ఈ సైకిళ్ల పంపిణీ పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుకునే ప్రతి విద్యార్థినీ, విద్యార్థికి ఈ సైకిల్ ను అందజేయాలని కలెక్టర్ ను కోరారు.

**- టెన్త్ విద్యార్థుల కష్టాలను తొలగించేందుకే సైకిళ్ల పంపిణీ...**

ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత కూడా స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారనే విషయం బండి సంజయ్ కుమార్ దృష్టికి వచ్చింది. వేల రూపాయలు వెచ్చించి సైకిళ్ల కొనే స్తోమత ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లలకు లేదని గ్రహించిన బండి సంజయ్ సీఎస్సార్ ఫండ్స్ ను సేకరించి 20 వేల సైకిళ్లను కొనుగోలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కానుక పేరుతో ప్రతి ఒక్కరినీ సైకిళ్లను పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు.

**- బండి రూట్ సపరేట్**

వాస్తవానికి రాజకీయ నాయకులు తమ బర్త్ డే వస్తుందనగానే కేకులు కట్ చేయించడం, ఊరూవాడా సంబురాలు చేయడం, మందు పార్టీలు అరెంజ్ చేయడం నిత్యకృత్యంగా జరిగే తంతు. బండి సంజయ్ మాత్రం వీటికి భిన్నంగా గత కొన్నేళ్లుగా తన పుట్టిన రోజును సైతం పేద వర్గాలకు మరింత సేవ చేసేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా పేదలకు వైద్య, విద్యం అందని ద్రాక్షలా మారడంతో ఆయా రంగాల ద్వారా పేదలను ఆదుకునే విధంగా వైవిధ్యమైన సేవా కార్యక్రమాలను చేపడుతుండటం విశేషం.

**- ఏరియా ఆసుపత్రులకు రూ.5 కోట్ల విలువైన ఆధునాతన మెడికల్ ఎక్విప్ మెంట్స్ అందజేత**

అట్లాగే ఇటీవల వేములవాడ, హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ఏరియా ఆసుపత్రుల్లో ఆధునాతన పరికరాల కొరతతో రోగులు ఇబ్బంది పడుతున్నారని, ఆర్థిక స్తోమత లేకపోవడంతో వివిధ రకాల టెస్ట్ ల కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించలేక తనువు చాలిస్తున్నారని తెలుసుకున్న బండి సంజయ్ దాదాపు రూ.5 కోట్ల రూపాయల సీఎస్సార్ ఫండ్స్ ను సేకరించి ఆయా ఆసుపత్రులకు అవసరమైన ఆధునాతనమైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందించడం విశేషం.

**- వైద్య, విద్యా రంగాలపైనే ఫోకస్...**

గతంలోనూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలోని ఆసుపత్రుల్లోనూ రోగులకు మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చుతో 2 కోట్ల విలువైన మెడికల్ ఎక్విప్ మెంట్ ను బండి సంజయ్ అందించారు. అంతకుముందు 'సంజయ్ సురక్షా' పేరుతో అంబులెన్స్ లను అందించారు. ఇవిగాకుండా మెడిసిన్స్, ఫ్రీజర్స్ సహా ఆసుపత్రులకు అవసరమైన మెడికల్ ఎక్విప్ మెంట్ ను సైతం అందించారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి రోగుల వద్దకు నేరుగా వెళ్లి పరామర్శించడమే కాకుండా అవసరమైన అన్ని రకాల మెడిసిన్స్, ఇంజక్షన్స్, గ్లౌజులు, మెడిసిన్స్ వంటివి అందించి అండగా తానున్నానంటూ భరోసా ఇస్తూ రోగులకు మనోధైర్యం నింపారు.

# అగ్రహారం అంజన్న భక్తులకు మెరుగైన సౌకర్యాల ఏర్పాటు

**- రూ. 34.5 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం - ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

సూర్య, వేములవాడ:3

అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయం శ్రీ రాజ రాజేశ్వరస్వామి, దేవస్థానం అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మార్బుల్ ఫ్లోరింగ్ పనులు రూ.34.50 లక్షల సాండ్ ఫండ్ మంజూరు చేసి మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతరమంత్రుల సహకారంతో రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, దాదాపు 150 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఈ నెల మూడో వారంలో రూ.76 కోట్ల పనులకు టెండర్ కానున్నట్లు వివరించారు. అలాగే రోడ్డు విస్తరణ పనులు కూడా ఇటీవలే మొదలయ్యాయని తెలిపారు. వీ.టీ.డీ.ఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమగ్ర ప్రణాళిక తో పనులు వేగవంతంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి రానురాను పెరుగుతోందని దానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయాన్ని విస్తరిస్తామని స్పష్టం చేశారు. భక్తుల రద్దీతో వేములవాడలో చిరు వ్యాపారులు, వ్యాపారులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అగ్రహారం అంజన్న ఆలయంలో ఇటీవల ప్రాకారం, ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశామని గుర్తు చేశారు.



జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతోనే అంజన్న ఆలయ అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని అభినందించారు. అంజన్న ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో అన్ని వర్గాల పేదల శుభ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ఆర్థికంగా కూడా వారికి ఇబ్బంది కలగదని తెలిపారు. నియోజకవర్గం జిల్లాలోని ప్రతి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ కట్టేందుకు ఆలోచిస్తున్నామని తెలిపారు.ఎస్.డీ.ఎఫ్ నిధుల నుంచి ఒక్కో ఫంక్షన్ హాల్ కు రూ. 10 లక్షలు కేటాయిస్తామని మిగతా నిధులతో కలిపి వాటి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. దేశ ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. వేములవాడలో ఇటీవల వేద విద్యార్థులకు నాలుగు రోజులపాటు నాలుగు వేదాంశాల్లో పరీక్షలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ పరీక్షలకు దేశంలోని ఆయా ప్రాంతాల నుంచి 160 మంది వేద విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. గతంలో ఈ పరీక్షలు తిరుమల తిరుపతి దేవస్థానం లో జరిగాయని చెప్పారు. రాజన్న ఆలయ ఖ్యాతి దేశమంతా విస్తరిస్తోందని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం, అగ్రహారం అంజన్న ఆలయం అభివృద్ధికి అంతా కలిసి ముందుకు వెళ్దామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనల మేరకు అగ్రహారంలోని అంజన్న ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మార్బుల్ ఫ్లోరింగ్ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తుల సంఖ్య కనుగుణంగా ఆలయంలో సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్. అధికారులు సుదర్శన్ రెడ్డి, ఆలయ అధికారులు శ్రీనివాస్, పురోహితులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన తయారీకి గ్యాస్ కనెక్షన్లు మంజూరు

**- రాష్ట్రంలోనే ప్రథమంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అమలు**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- సిరిసిల్ల గీతానగర్ బడిలో షురూ**

సూర్య, రాజన్న సిరిసిల్ల



జిల్లాలోని 458 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జెడ్పి.హెచ్.ఎస్ లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులకు కట్టెల పొయ్యి పై ఆహార పదార్థాలు సిద్ధం చేయవద్దని సూచించారు. దీంతో వాతావరణ కాలుష్యం, ఇతర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జిల్లాలోని 458 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌ పై సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధముగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌ లపై సిద్ధం చేయనున్నారు. ఇందులో భాగంగా ముందుగా సిరిసిల్ల లోని గీతా నగర జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించారు.

## బి.ఎల్.ఓలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇల్లు సందర్శించాలి

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

సూర్య, చొప్పదండి



బూత్ స్థాయి అధికారులు కొత్త ఓటర్ల నమోదు సందర్భంలో క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అన్నారు. చొప్పదండి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బూత్ లెవెల్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఓటర్లను నమోదు చేసినప్పుడు, లేని ఓటర్లను జాబితా తొలగించినప్పుడు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. ఫారం 6, 7, 8 పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు లేకుండా ఉండరాదని సూచించారు. క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ పూర్తి ఆధారాలతో ఎప్పటికప్పుడు ఓటర్ల నమోదు, తొలగింపు చేపట్టాలని తెలిపారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయడంలో బిఎల్ఓల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. కొత్తగా వచ్చిన నిబంధనలు, మార్పులు, సడలింపులపై ఎప్పటికప్పుడు అవగాహనతో ఉండాలని, ఏమైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. బూత్ లెవెల్ ఆఫీసర్లలో ఎవరైనా ఇంటర్ పూర్తి చేయని వారు ఉంటే ఓపెన్ స్కూల్లో తప్పకుండా చేరాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎంపీడీవో వేణుగోపాల్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్,ఎం.పి.ఓ రాజగోపాల్ రెడ్డి, ఎలక్షన్ డి.టి మనోజ్ పాల్గొన్నారు.

## ధర్మపురిలో భక్తుల రద్దీ

సూర్య, ధర్మపురి:

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి క్షేత్రంలో భక్తుల రద్దీ పెరిగింది. ఆషాఢశుద్ధ త్రయోదశి సందర్భంగా సోమవారం భక్తులు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా పవిత్రమైన గోదావరి నదిలో స్నానము ఆచరించిన అనంతరం శ్రీ యోగానంద లక్ష్మీనరసింహాస్వామి దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అనుబంధ దేవాలయములైన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం పక్షాన భక్తులకు సౌకర్యాలు కల్పించారు.



# మండలంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**సూర్య ఎండపల్లి**
ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా వెల్గటూర్ మండల సమాఖ్య లో ఏర్పాటుచేసిన ఉమ్మడి మండల సమావేశంలో వివో ఏ లు గ్రామ సంఘం అధ్యక్షురాలు హాజరు కావడం జరిగింది, రెండు మండలాల ప్రగతి గురించి చర్చించి వాటి యొక్క వివరాలు చెప్పడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళా లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి మహిళను కోటీశ్వరాలుని చేయడానికి ప్రభుత్వం గట్టి పట్టుదలతో మహిళా లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కోసం ఒక్క బస్సును మంజూరి చేయడం జరిగింది,అదేవిధంగా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి బ్యాంకు లింకేజీ రుణాలు 2024-2025 సంవత్సరం లో 49.62 కోట్ల రూపాయలు వెల్గటూర్ మండలం లోని మహిళా సభ్యులకి ఇప్పించడం జరిగింది ఈ ఆర్థిక సం 2025-2026 లో 980 సంఘాలకు గాను 61 కోట్ల లక్ష్యం గా పెట్టుకోగా ఏప్రిల్ 25 నుండి ఇప్పటి



వరకు 9 కోట్ల రూపాయలు వెల్గటూర్ మండలం లో ని సభ్యులకు ఇప్పించడం జరిగింది, 2) అమ్మ ఆదర్శ పాఠశాలల్లో గ్రామసంఘం అధ్యక్షురాలు చైర్మన్ గా ఉండి స్కూల్ మారమ్మతులు, కొత్త పిల్లల్ని చేర్పించడం, రెగ్యులర్ గా సమావేశాలకు హాజరు కావడం వంటి పలు పనులు చేపడుతున్నారు 3) 2024-2025 ఆర్థిక సంవత్సరంలో పీఎం ఎఫ్ఎంఈ పథకం క్రింద 21 మంది సభ్యులకు గాను ఒక్క కోటి 97 లక్షల రూపాయలు 35% సబ్సిడీతో అందజేయడం జరిగింది 4) మండలం లోని 43 స్కూల్ లకి సంబంధించి అన్ని స్కూల్ పిల్లలు కి స్కూల్ యూనిఫామ్ కుట్టించడం జరిగింది 5)మండలం లోని మహిళా లకి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణం భీమా ద్వారా 10 చనిపోయిన మహిళలు తీసుకొన్న ఋణం మొత్తం రూపాయలు 983658/- రూపాయలు వారి వారి రుణం ఖాతాకీ జమ చేయడం జరిగింది 6) మహిళా సంఘాలకి సంబందించిన వడ్డీ లేని రుణాలు కూడా మంజూరు చేయడం జరిగింది ఇట్టి డబ్బులు తేదీ 12. 07.2025 నుండి వారి వారి సంఘాల ఖాతాలకు జమ చేయడం జరుగుతుంది పైన తెలిపిన ప్రగతి వెల్గటూర్ మరియు ఎండపల్లి మండలాలకి సంబందించిన ప్రగతి, ఇట్టి సంబరాలు కార్యక్రమానికి డి ఆర్ డి ఓ రఘువరన్ ముఖ్య అతిథిగా హాజరై ఆర్థికంగా అభివృద్ధి చెందిన మహిళలను గౌరవ డి ఆర్ డి ఓ సన్మానిచడం జరిగింది అదేవిధంగా మండల సమాఖ్య ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య అధ్యక్షులు రజిత,కార్యదర్శి మౌనిక, కోశా ధి కారి మాధవి, ఏపీఎం చంద్రకళ సీసీలు మురళి, గంగారాం, తిరుపతి, సతీష్, ప్రేమలత , రెండు మండలాల వివో అధ్యక్షులు, వివో ఏలు హాజరు కావడం జరిగింది.

## మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ రవీందర్

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్వయంగా మొక్కలు నాటి ప్రారంభించడం జరిగింది.మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదం తో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవం -2025 కార్యక్రమాన్ని నిన్న ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు.ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని అన్నారు.మనం చెట్లను కాపాడితే,చెట్లు మనల్ని కాపాడుతుంది.ఆడబిడ్డలు ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టుగానే ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలను నాటాలి. ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అనుభవంతో నేర్చుకున్న పాఠాలు.అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలి అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్, టి.ఎం.సి శ్రీరామ్,ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,మహిళా సంఘాల సభ్యులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల ఆద్యుడు...అందరి ఆత్మ బంధువు

**సూర్య,రాయికల్**
సంక్షేమ పథకాల ఆద్యుడు,అందరి ఆత్మబంధువు మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యాకల రమేష్,గోపి రాజారెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం,104,108 సేవలు ప్రవేశపెట్టి నిరుపేద ప్రజల ప్రాణాలను కాపాడారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కొయ్యడి మహిపాల్,షాకీర్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, తంగేళ్ల రమేష్,షంషీర్,తలారి రాజేష్,ముస్కు,హరీష్ రావు, రాజేశ్వర్ రావు,ఏములు మురళి,మంద రమేష్,కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,ఏలేటి రాజేందర్,భూక్యా నందు,కొత్తపెల్లి గోపాల్,భూమా గౌడ్,బత్తిని నాగరాజు,రాజీవ్,సాగర్, రాంకీ, సంతోష్, రాజేష్, రాజారెడ్డి ,కాటిపెల్లిరాంరెడ్డి, మసుద్,రవి,కటుకం సాయి, సంతోష్,శివ,రాజేష్,కిశోర్, రాజారెడ్డి,నవీన్ తిరుపతి,షాబీర్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు

**సూర్య - కథలాపూర్**



అపార భగీరథుడు,ఆరోగ్యశ్రీ ప్రధాత, మహానేత డాక్టర్ వైయస్ఆర్ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర పి సి సి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య లు మాట్లాడుతూ 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య భూమిక పోషించి ముఖ్యమంత్రి పదవి భాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన చిత్ర పటం ముందు కేకు కట్ చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, చెదలు సత్యనారాయణ, వెలిచాల సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు వేగ్యరపు శ్రీహరి, మండల కార్యవర్గ సభ్యుడు జవ్వాజి రవి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు లింగంగౌడ్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల సంతోష్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, పులి హరి ప్రసాద్,ఆఫీజ్, వర్దినేని లింగారావు, ఆకుల శంకర్,బజాజ్ మహేష్, బోదాసు నర్సయ్య, మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎపిపి బిట్ల నరసయ్య.

**సూర్య జగిత్యాల:**



జిల్లా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియామకం అయిన బిట్ల నరసయ్య జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యేను కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. బిట్ల నరసయ్య 2001 నుండి 24 ఏళ్లుగా న్యాయ వాద వృత్తిలో కొనసాగుతుండగా మూడు సంవత్సరాల కాలపరిమితి కోసం ఆయన ఎ పి పి గా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలుగూరి దామోదర్ రావు,బార్ అసోసియేషన్ సెక్రటరీ అందె మారుతి , న్యాయవాదులు రామచంద్రం, శ్రీపాల్ రెడ్డి, చిత్తారి మల్లయ్య, ఓం ప్రకాష్, ఎర్ర నర్సయ్య, తుమ్మనపల్లి రమేష్, మధుసూదన్ రెడ్డి, బి.శ్రీనివాస్, పవన్ కుమార్, బి.గోపి కిషన్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలనను ఎవరు మర్చిపోలేదన్నారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్,జలయజ్ఞం, రైతు రుణమాఫీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యుత్ రంగం,రోడ్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చారని కొనియాడారు. ఆయన 29 సంవత్సరాలకే అసెంబ్లీలో పులివెందుల నుండి అడుగు పెట్టారని 1983లో అంటే కేవలం 35 సంవత్సరాల వయసు గల ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన నాయకుడిగా చరిత్ర సృష్టించాలన్నారు.అనంతరం ఆయన ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలుపరచి ప్రజల గుండెల్లో ఒక చేదరని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్ తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్,మ్యాకల నర్సయ్య,చిటిమెల్లి రంజిత్ కుమార్ గుప్తా,కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి,మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసి ఉర్ రహమాన్ వసీం,పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆడెపు మధు,వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్,కటుకం దివాకర్,గోడికె రాములు,కోట గంగాధర్,రిజ్వాన్ పాషా,చిట్యాల లక్ష్మీనారాయణ,పెండెం రమేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పిల్లలకు ఫిజియోథెరపీ

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర యందు గల భవిత కేంద్రం నందు మంగళవారం దివ్యాంగుల పిల్లలకు ఫిజియోథెరపీ ద్వారా వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవి కిరణ్,ఐఈఆర్ పి పెద్దోళ్ళ సృజన, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, లక్కాడి రాజారెడ్డి,పి.రమేష్,సిఆర్ పి కుడుకల రవీందర్ పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీత్లా భవాని పండుగ వేడుకలు

**సూర్య పెగడపల్లి**



మండలంలోని ఏడు మోటలపల్లి తండాలో మంగళవారం సీత్లా భవాని పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి తండావాసులు ఊరేగింపు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజనులు ప్రతి సంవత్సరం లాగానే వర్షాకాలం ఆరంభంలో వర్షాలు సమృద్ధిగా కురియాలని, పంటలు బాగా పండాలని, ప్రజల క్షేమంగా ఉండాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్,అజ్మీర రాములు నాయక్ నగవత్ బాలు నాయక్, బక్క నాయక్, అజ్మీర తిరుపతి నాయక్, భూక్య తిరుపతి నాయక్ అంజన్న నాయక్, దేలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తండాలలో సీతుల భవాని వేడుకలు

**సూర్య - కథలాపూర్**
మండల కేంద్రంలోని కలిగోట తాండ,రాజారాం తండాలో మంగళ వారం సితుల భవాని వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆచారం ప్రకారం సితుల భవానికి మొక్కులు చెల్లించుకుని సంబరాలు జరుపు కున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫిషర్ మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ధరవత్ ప్రకాష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్,తిరుపతి నాయక్, గోపీ నాయక్,రాజేష్ నాయక్ తదితరులు ఉన్నారు.



# నాలుగు లేబర్ కోడుల రద్దుకై దేశవ్యాప్త సమ్మె లో పాల్గొనండి

## - ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు ఈ.నరేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**

నాలుగు లేబర్ కోడుల రద్దుకై సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రామగుండం రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించే సమ్మె విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు ఈ.నరేష్ పిలుపునిచ్చారు. ఆర్జీ–2 డివిజన్ పరిధిలోని 8వ కాలనీ లోని 4వ జోన్ లో సమ్మె ప్రచారంలో భాగంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు ఈ.నరేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల నాయకత్వంలో సమ్మె జరగబోతుందని ఈ సమ్మెలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలన్నారు. కనీస వేతనం




రూ.26,000 ఉండాలని కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ వేతనాలను సింగరేణిలో అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అధికారంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ మోడీ సర్కార్ బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూల కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని, ఈ నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే సమ్మె లో కార్మికులంతా భాగస్వాములు కావాలన్నారు. నాలుగు లేబర్ కోడుల రద్దుకై ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక గా నిలవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్, సెక్షన్ కార్యదర్శి ఇరుగురాల గట్టయ్య, గుడిసెల రాయమల్లు, ఈ.పోచం, బుచ్చమ్మ, చంద్రగిరి లింగయ్య, ఎం.దుర్గయ్య, ఆర్.లక్ష్మి, ఎం.రామనాయక్, ఏ.రమేష్, ఏ.వెంకటేష్, లక్ష్మి, కవిత నాయక్, నవీన్, బుజ్జమ్మ, కుమారి, ఎం.సమ్మయ్య, మహేందర్, ఈ.సుగుణ, మధునమ్మ ,ఎస్.నాగరాజు, దుర్గం బాబు, రాజబాబు, శంకరమ్మ ,సిహెచ్.దుర్గేష్, లక్ష్మి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు నిధుల విడుదల పై కాంగ్రెస్ నిర్లక్ష్యం - బిజెపి

**సూర్య, హుజురాబాద్:**

దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ దళితులను ఇబ్బంది పెడుతూ కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని బిజెపి నాయకులు అన్నారు. మంగళవారం హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయంలో బిజెపి నాయకులు దళిత బంధు రెండో విడత నిధుల విడుదల జాప్యం చేయకుండా విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రం ఏవోకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధు నిధులను మంజూరు చేయకుండా దళితులని కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని, కేవలం స్థానిక సంస్థల ఎలక్షన్ లో గెలవడం కొరకు దళిత బంధు డ్రామా ఆడుతుందని, రెండో విడత దళిత బంధు నిధులు విడుదలయ్యే సమయానికి ఆలస్యమై 2023 అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా నిలిచిపోయినదని అన్నారు. దళిత బంధును గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుంటుందని, దళితుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా వెంటనే రెండో విడత దళిత బంధు నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, నాయకులు నల్ల సుమన్, యంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, అంకటి వాసు, సబ్బని రమేష్, పదారి కొమరయ్య, బొరగాల సారయ్య, గంట సంపత్, ఒడ్నాల చంద్రిక, కొలిపాక వెంకటేష్, బూత్ అధ్యక్షులు క్యాస వెంకటేష్, రాజేష్ ఖన్నా, అయిత సందీప్, గరిగ శివకృష్ణ, చెత్తర్ సింగ్, తాళ్లపెల్లి దేవేంద్ర, కొడిమ్యాల పవన్ కుమార్, రాపాక రాజు, ఆవుల సదయ్య, భాస్కర్ యాదవ్, గుడపాటి కొండారెడ్డి, నీలం రవీందర్, గంధం సంతోష్, తూర్పాటి సునీల్ పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు.

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బూత్ స్థాయి అధికారులకు మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. కొత్త ఓటర్ కార్డు నమోదులో ఇంటి నెంబర్ కేటాయింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓటర్ కార్డులో సవరణల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలపై బూత్ స్థాయి అధికారులకు పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వహదిద్దీన్, రెవిన్యూ పరిశీలకులు వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, రెవిన్యూ సిబ్బంది మల్లేష్ రాజేష్ ,రాజేందర్ ,సంపత్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శీత్ల భవాని వేడుకలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో లంబాడ సోదర సోదరీమణులు శీత్ల భవాని వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట సింగల్ విండో చైర్మన్ , జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రతి సంవత్సరం ఈ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య నాయక్, కిరణ్ నాయక్, కళ్యాణ్ నాయక్, రాజు నాయక్, రవి నాయక్, హరి సింగ్ నాయక్, పెద్ద ఎత్తున లంబాడా సోదరులు పాల్గొన్నారు.

## 18 నెలల పాలనలో హామీలను నెరవేర్చని కాంగ్రెస్

### - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య

**సూర్య, కోనరావుపేట**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తైనా ఇప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతు రుణమాఫీ కింద ఇప్పటివరకు కేవలం 60 శాతం కూడా మాఫీ చేయలేకపోయిందని ఆయన విమర్శించారు.మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్, వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇవ్వాలని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను కూడా అమలు చేయలేకపోయిందన్నారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలంటే మొదటగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తర్వాతే సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు జీవన్ గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గోపు పరశురాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు రాస రత్నాకర్ రెడ్డి, నాయకులు యాస రాజం, చక్రాల వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ జయంతి వేడుకలు సెంటినరీ కాలనీ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మాజీ ఎంపీపీలు అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, నీరజ తులసి రామ్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు మైదం భారతి వరప్రసాద్, ఎల్లే రాంమూర్తి, మాజీ ఎంపీటీసీలు ముస్త్యాల శ్రీనివాస్, తీగల సమ్మయ్య, బాబురావు, మాజీ సర్పంచ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం, దాసరి శివ, లక్ష్మణ్, చందు లాల్, పేరుమల్ల ప్రసాద్, శ్రీనివాస్, బంకు మల్లేష్, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల మండల ప్రత్యేక అధికారిగా శ్యామ్ ప్రసాద్

**సూర్య, కొడిమ్యాల**



మంగళవారం కొడిమ్యాల మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జగిత్యాల జిల్లా అగ్రికల్చర్ అధికారి శ్యాం ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏంపీడీవో స్వరూప, ఎంపీవో వెంకటేశ్వర్లు,సీనియర్ అసిస్టెంట్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

**సూర్య, జూలపల్లి**



పెద్దాపూర్ గ్రామంలో అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించకుండా, అనర్హులకు, కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెళ్ళ లక్ష్మి నర్సయ్య ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిలువ నీడలేని నిరుపేద వృద్ధుడు,వికలాంగుడు ఆడిచర్ల ఇస్తారి గుడిసె చూపిస్తూ కాంగ్రెస్ నాయకులకు పేదలు కనిపిస్తలేరా అంటూ మండిపడ్డారు.అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడమే ఇందిరమ్మ రాజ్యమా? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ కార్యకర్తలకు,లీడర్లకే ఇండ్లు కేటాయించారని తీవ్రంగా విమర్శించారు.ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేదల పేర్లు కాకుండా ఆర్థికంగా ఉన్న వారి పేర్లు,కాంగ్రెస్ వారి పేర్లు మాత్రమే ఉన్నాయని ఆరోపించారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకుడు ముఖం చాటేస్తున్నారని ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యే కల్పించుకుని గ్రామంలో రీసర్వే చేయించాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయించాలని లేని పక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె శ్రీనివాస్,చొప్పరి నర్సయ్య,చంద్రయ్య,పెసరు రాజేశం పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం హుజురాబాద్ మున్సిపాలిటి పరిధిలోని బోర్నపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ జీవించి ఉంటే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవని అన్నారు. వైఎస్ ప్రవేశపెట్టిన పథకాలు ఆయన లేకున్నప్పటికి ప్రజల మధ్య ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సందమల్ల నరేష్, కొత్తగట్టు చక్రపాణి, సందమల్ల బాబు, దుబాసి బాబు, రాఘవేంద్ర, కెఆర్ బిక్షపతి, గదె శ్రీకాంత్, బావు తిరుపతి, జంగ అనిల్, ఓదేలు, ముక్క రమేష్, ఎర్ర అనిల్, తాడెం నాగరాజు, ముక్క రవితేజ, అన్వేష్, గద్దల కార్తికేయ, వరుణ్, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**సూర్య మల్యాల**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా మండల కేంద్రం బ్యాక్ చౌరస్తా సోనియాగాంధీ గుడి వద్ద మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ మహిళలకు పావలా వడ్డీ రుణాలు రాజీవ్ యువశక్తి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి దారం ఆది రెడ్డి శనిగారపు తిరుపతి మ్యాక లక్ష్మణ్ ముత్యాల నరసింహారెడ్డి కొండ బత్తిని అనిల్ వెంకటేష్ సంజీవ్ కోరే రెడ్డి మారుతి తదితరులు పాల్గొన్నారు

## వీర్నపల్లిలో ఘనంగా గిరిజనుల ఆరాధ్య పండుగ సీత్ల

**సూర్య వీర్నపల్లి**



గిరిజనులు ప్రతి ఏటా నిర్వహించే సీత్లా పండుగను వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు బాబాయ్ చెరువు తండా ఎర్రగడ్డ తాండ బావుసింగ్ నాయక్ తండ గ్రామాల్లో గిరిజన పెద్దలు భక్తి శ్రద్ధలతో సీత్లా పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు గ్రామ సమీపంలో ఉన్న అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహించడమే కాకుండా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలంటూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సీత్లా పండుగ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఓ శేషాద్రి అనంతరం తండాలోని నృత్యాలు, ఆటపాటలతో గిరిజనులు ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గిరిజనులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని, ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని, 1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొంది



పీపుల్స్ లీడర్ గా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. 1999%-%2004లో ఆంధ్రప్రదేశ్ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఎంతో చురుకైన పాత్ర పోషించి పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని, 2004లో మొదటి సారి సీఎంగా బాధ్యత తీసుకున్నారన్నారు. "పాదయాత్ర" ద్వారా తెలుసుకున్న ప్రజా సమస్యలపై ఆయన దృష్టి సారించి, ప్రజా సంక్షేమం పట్ల ఆయన నిబద్ధతతో, అకుంఠిత దీక్షతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి ప్రజా బంధువు అయ్యారని, అందులో భాగంగానే, రైతుల సంక్షేమం వంటి పథకాలతో ప్రజాసేవకు ప్రాధాన్యత ఇచ్చారని, ఫ్రీ ఎలక్ట్రిసిటీ (రైతులకు మొదటి రోజు నుంచి), "రాజీవ్ ఆరోగ్యశ్రీ" మెడికల్ స్కీం, ఇందిరమ్మ హౌసింగ్, పింఛన్ల పెంపు, ఫీ రీయంబర్స్మెంట్, 108, మొదలైన పలు గొప్ప సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలేరామారావు కనుమల్ల సంపత్ కనుమల్ల రామకృష్ణ బుర్ర రమేష్ గంగారం మహేష్ మారేపల్లి ప్రశాంత్ పెద్దిశివకుమార్ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో లాంగ్ స్టాండింగ్ అధికారులను వెంటనే బదిలీ చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే లాంగ్ స్టాండింగ్ అధికారులను వెంటనే బదిలీ చేయాలని సీనియర్ బీజేపీ నాయకులు, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ములుమూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న లాంగ్ స్టాండింగ్ అధికారులను ఎందుకు బదిలీ చేయడం లేదని ప్రశ్నించారు. వారిని బదిలీ చేయకపోవడం వల్ల ఒకే ఏరియాలో ఉంటూ అవినీతికి పాల్పడే అవకాశం ఉందని, అంతేగాక ఫోకల్ పాయింట్ లలో ఉన్న అధికారులు మూడు సంవత్సరాలకు మించి ఉండకూడదనే నిబంధన ఉన్న కూడా గత పది సంవత్సరాలుగా ఒకే ఏరియాలో కొనసాగుతున్నారని తెలిపారు.సింగరేణి లో ఉన్న లాంగ్ స్టాండింగ్ అధికారులను వెంటనే బదిలీ చేయాలని, లేనిచో ఇట్టి అంశాన్ని బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమన్ని విజయవంతం చేయాలి...

### - డీఆర్డీవో శేషాద్రి

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం బాబాయి చెరువు తండ గ్రామంలో వన మహోత్సవానికి సిద్ధంగా ఉన్న నర్సరీని మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి సందర్శించారు. ఈ స్సందర్భంగా వారు మాట్లాడుతూ.. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలని, మొక్కలు పడేయవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో వాజిద్, ఏపీఓ, శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శీత్ల భవాని వేడుకలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట :**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో లంబాడ సోదర సోదరీమణులు శీత్ల భవాని వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి పేట సింగల్ విండో చైర్మన్, జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రతి సంవత్సరం ఈ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య నాయక్, కిరణ్ నాయక్, కళ్యాణ్ నాయక్, రాజు నాయక్, రవి నాయక్, హరి సింగ్ నాయక్, పెద్ద ఎత్తున లంబాడా సోదరులు పాల్గొన్నారు.

### బుగ్గ రాజేశ్వర తండాలో...

మండలంలోని బుగ్గ రాజేశ్వర తండా గ్రామంలో శీత్ల భవాని వేడుకలు ఘనంగా జరిపారు. పెండ్లి కాని ఆడబిడలు గిరిజన సంప్రదాయంలో నైవేద్యం తీసుకొని వచ్చి సంప్రదాయంగా నిర్వహించే పండుగ శీత్ల భవాని పండుగ అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండానాయక్ అజ్మీరా తిరుపతినాయక్, కారబారి హీరామన్నాయక్, రూప్లనాయక్, దేవేందర్ నాయక్, బాలునాయక్ , నక్క మోహన్ రెడ్డి, హేమాజీ, నరేష్, లింబానాయక్, శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు రామంచ దర్గా ముస్తాబు.

**- 10,11న జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలి.**

**- దర్గా నిర్వాహకుడు మహమ్మద్ కరీంఖాన్ వెల్లడి.**

**సూర్య, చిగురుమామిడి.**



మండలంలోని రామంచ గ్రామంలో ఈనెల 10న గురువారం,11న శుక్రవారం రెండు రోజులపాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు రామంచ దర్గాను ముస్తాబు చేసి,అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దర్గా నిర్వహకుడు మహమ్మద్ కరీంఖాన్ తెలి పారు.జిల్లాలోనే రెండో అతి పెద్దదిగా పేరొందిన ఈ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాను విద్యుత్ బల్బులతో అందంగా ముస్తాబు చేస్తూన్నట్లు చెప్పారు.దర్గాలో ఈనెల 10న రాత్రి నుండి 11న తెల్లవారుజాము వరకు ప్రత్యేక పార్థనలు కోనసాగుతా యని చెప్పారు.వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కోన్నారు.సందల్ ఊరేగింపులో పాల్గొని దర్గాలో మొక్కులు తీర్చుకోవాలని కోరారు.ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని,భక్తులకు అన్నదానం సైతం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహకుడు కరీంఖాన్ వివరించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కీ.శే.సౌమిత్రి నారాయణాచార్యులు స్మారకార్థం వారి కుమారులు హైదరాబాద్ చిలకలగూడ కట్ట మైసమ్మ-పోచమ్మ ఆలయ ప్రధాన పూజారి సౌమిత్రి తిరుమలాచార్యులు ప్రతి విద్యార్థికి ఆరు బుక్కులు, రెండు పెన్నులు చొప్పున 600 నోటుబుక్కులు, ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థికి మూడు బుక్కులు చొప్పున 200 బుక్కులు మొత్తం 800 బుక్కులు 200 పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణులు అవ్వాలని, పోయినసారి లాగానే పదిలో ఉత్తీర్ణులైన మొదటి ముగ్గురికి ఐదు వేలు, మూడు వేలు, రెండు వేల నగదు బహుమతిగా స్వాతంత్ర దినోత్సవం రోజున అందజేస్తానని తెలియజేశారు. వారు అందజేసిన నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లను ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవళ్ళ వనజ, చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుంట వెంకటేశం, గుండేటి సత్యనారాయణ, మల్లారం శంకర్, ఆడెపు రవి, పిఈటి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడి రిమాండ్

**సూర్య, ధర్మపురి:**

అత్యాచారం కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలానికి చెందిన 19 సంవత్సరాలు గల అమ్మాయి ని గత 10 రోజుల క్రితం వెలుగు గంగాధర్ అనే నిందితుడు అత్యాచారం చేయగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహా రెడ్డి అదుపులోకి తీస్కొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైద్య సేవలు, విద్య, రేషన్ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా వైఎస్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. పేదలకు కిలో బియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు రీయింబర్స్మెంట్ వంటి అనేక ప్రజాహిత పథకాల ద్వారా ఆయన సాధించిన సేవలు మరపురానివి అన్నారు. అలాగే మండల యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు 10 వేల విలువైన విలువ గల నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నాలుక సత్యం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్లు మాంధాల లింబయ్య, మ్యాకల ప్రభాకర్, సీనియర్ నాయకులు ముదాం ప్రదీప్, మధుకర్ రెడ్డి, బొర్ర రవి, ములిగే నవీన్, నక్క నవీన్, పాకాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

### - డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పోట్రు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పోట్రు అన్నారు. సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా లో డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పోట్రు పర్యటించారు. ఆర్కే న్యూటెక్ భూగర్భ గనిలో పని ప్రదేశాలను పరిశీలించారు. పని స్థలాల గురించి డైరెక్టర్ కు జీఎం మునిగంటి శ్రీనివాస్ వివరించారు.

## వీర్నపల్లి మండల కేంద్రంలో మొహర్రం వేడుకల..

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మలిద ముద్దలతో, బెల్లం డప్పుచప్పుల మధ్య పీరీలను ఊరేగిం చారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాలతో ఇంటికి ఇంటికి చెత్త సేకరణ


**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆదేశాలతో మంథని డివిజన్ లోని గ్రామ పంచాయతీలలో తడి చెత్త పొడి చెత్త పై గ్రామ ప్రజలకు అవగాహన కలిగేలా ఇంటికి ఇంటికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ మైక్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కే.సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చెత్త సేకరణ చేశారు.

## పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి విరాళం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొలనూర్ లో పునర్నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి సంకినేని సురేఖ విష్ణు ప్రసాద్ రావు 3 లక్షల విరాళం మంగళవారం ఆలయ కమిటీ కి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... పుట్టిన ఊరు లో అమ్మవారికి గుడి నిర్మాణానికి విరాళం ఇవ్వడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోచమ్మ ఆలయకమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి బిజెపిలో వర్గ పోరు..

## - తారస్థాయికి చేరిన అంతర్గత విభేదాలు.. గుజ్జుల,దుగ్యల వర్గీల మధ్య మాటల యుద్ధం


## - వర్గ పోరు తో జిల్లాలో బలహీన పడుతున్న బిజెపి పార్టీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీలో అంతర్గత పోరు తారాస్థాయికి చేరింది. గుజ్జుల, దుగ్యాల వర్గీయుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. పెద్దపల్లిలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దుగ్యాల వర్గీయులు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పై తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు. పెద్దపల్లి ప్రజలు రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ప్రజాసేవను పక్కకు పెట్టి వందల కోట్లు కూడబెట్టుకున్నాడని ఆరోపించారు. ఇతర పార్టీలకు బిజెపిని తాకట్టు పెట్టి లబ్ధి



పొందుతున్న నీచ సంస్కృతి గుజ్జులది అని ఘాటువాక్యాలు చేశారు. మంగళవారం గుజ్జుల వర్గీయులు సమావేశం ఏర్పాటుచేసి దుగ్యాల, అతని అనుచరులపై ఘాటైన మాటలతో విరుచుకుపడ్డారు. బీజేపీ కార్యకర్తలపై ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టిన ఘనత దుగ్యాల ప్రదీప్ రావు వర్గీయులదేనని వారు ఆరోపించారు. దుగ్యాల ప్రదీప్ రావు వర్గీయులు రామకృష్ణారెడ్డిపై చేసిన వ్యాఖ్యలు వారి అవివేకానికి నిదర్శనం అని ఘాటుగా విమర్శించారు. రామకృష్ణారెడ్డి సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగారని అన్నారు. ఉమ్మడి జిల్లాల కార్యకర్తలు ఆయన్ను బలమైన నాయకుడిగా భావిస్తున్నారని వారు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో దుగ్యాల ఒక్క కార్యకర్తను కూడా కలుపుకొని పోవడంలేదన్నారు. జిల్లాలో చాలామందికి దుగ్యాల పేరే తెలియదని గత ఎన్నికలలో దుగ్యాల ప్రదీప్ రావు పార్టీ ఇచ్చే నిధుల కోసమే ఎమ్మెల్యేగా పోటీ చేశారని గుజ్జుల వర్గీయులు



ఆరోపించారు. గుజ్జుల అనుచరులమైన తమపై ఒక్క అవినీతిని నిరూపించినా దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అక్రమ ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టి పైసలు దండుకునేది దుగ్యాల ప్రదీప్ రావు అనుచరులది దండుపాళ్యం బ్యాచ్ అని పేర్కొన్నారు. తమ నాయకుడైన గుజ్జులపై దుగ్యాల వర్గీయులు మరో మారు అనిచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఇరు వర్గాల మధ్య వర్గపోరుతో జిల్లాలో బిజెపి పార్టీ బలహీన పడుతుందని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం చొరవ తీసుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# అందరికీ వైద్యం అదే మా లక్ష్యం.

**- ఎల్ జి రామ్ హెల్త్ కేర్ %డ% వెల్ఫేర్ సొసైటీ చైర్మన్, ఎమ్మెల్సీ ఎల్.రమణ**

**- జిల్లా కేంద్రంలో మెగా ఉచిత వైద్య శిబిరం.**

**సూర్య జగిత్యాల:**

ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలని తమ లక్ష్యమని ఎల్ జి రామ్ హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు.




జగిత్యాల పట్టణంలోని స్థానిక శుభమస్తు కన్వెన్షన్ (టౌన్ హాల్) లో ఎల్ జి రామ్ హెల్త్ కేర్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సౌజన్యంతో అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎల్ జి రామ్ హెల్త్ కేర్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆదేశాల మేరకు హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హెల్త్ క్యాంపు సందర్శించి సమాజానికి ఉపయోగపడే విధంగా హెల్త్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో ఈ సొసైటీ ద్వారా చాలామంది నిరుపేదలకు ఉచిత వైద్య చికిత్స అందించడం జరిగింది నిరుపేదలకు వైద్య సహాయం అందాలనే ఉద్దేశంతో కరీంనగర్ అపోలో రిచ్ హాస్పిటల్ కు సంబంధించినటువంటి వైద్యుల బృందం వివిధ రకాల వైద్య సేవలు వచ్చినటువంటి ప్రజలకు ఉచిత టెస్టులు అందించి పరీక్షించడం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు .ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ అందరికీ వైద్యం అందాలనే ఒక సదుద్దేశంతో పేదలకు కనీస వైద్య సదుపాయాలు అందాలని ఉద్దేశంతో, పేద ప్రజలకు మెరుగైన వైద్యము సదుద్దేశంతో ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది. వచ్చినటువంటి రోగులకు ఆస్పత్రి వైద్య సిబ్బందితో తగిన పరీక్షలు చేయించి వారికి అవసరమైనటువంటి పరీక్షలు చేపించి వైద్యుల ద్వారా మందులను అందించామన్నారు . గ్రామాలలో ఉన్నటువంటి నిరుపేదలకు వైద్యం అందించాలని భావనతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానంతరం హాస్పిటల్ వైద్యులను, యాజమాన్యాన్ని, సహకరించిన వాలంటీర్లను సొసైటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్, ఎల్.జి.రామ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అయిల్నేని సాగర్ రావు , సొసైటీ సభ్యులు,అపోలో హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన ఎస్సై వేముల లక్ష్మణ్ గర్జనపల్లి గ్రామానికి చెందిన గుంటుకు రాజు అనే వ్యక్తి మొబైల్ ఫోన్ పొలం కాడికి వెళ్తుండగా జేబులో నుండి పడిపోయిందని. ఈ క్రమంలో ఫోన్ ఎక్కడో పడిపోయింది. వెంటనే అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై వేముల లక్ష్మణ్ వెంటనే సిగ్నలింగ్ ద్వారా ఫోన్ మరిమడ్ల గ్రామంలో ఉందని గుర్తించారు. కానిస్టేబుల్ సాయి ఆ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని గుంటుకు రాజు అందించారు.

# బుధవారం దేశవ్యాప్తంగా సమ్మె

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యపై బుధవారం దేశవ్యాప్తంగా సమ్మె లో భాగంగా వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులందరూ సమ్మె నోటీసును మండల ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ వాజిద్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ. కార్మికులందరూ రేపు ఒక్కరోజు మాత్రమే పని చేయవద్దని పనిచేయకుండా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీల సైకిళ్ల పంపిణీకి బిజెపి నేతల పాఠశాలలు సందర్శన

**సూర్య వీణవంక**



ఈనెల 11 న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థినికి తన స్వంత ఖర్చులతో పంపిణికి ఏర్పాటుకు సిద్ధం చేయగా ఆయన ఆదేశానుసారం వీణవంక మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు మంగళవారం మండలములో పోతిరెడ్డి పల్లి, ఘన్ముకుల, ఎలబాక, గంగారం, వీణవంక, చల్లూరు, మామిడాల పల్లి పాఠశాలలను సందర్శించి సైకిళ్ల పంపిణీ కార్యక్రమం పై వివరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట నేతలు నరసింహరాజు, మాజీ సర్పంచ్ సంపత్ రావు, మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, ఉడుత కుమార్, వినోద్, భాస్కర్, అశోక్ తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**- ఎంపిడివో దమ్మని రాము**

**సూర్య గంగాధర**




మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని గంగాధర మండల అభివృద్ధి అధికారి దమ్మని రాము అన్నారు. గంగాధర ప్రగతి ఐకెపి మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి విజయవత్సవ సంబరాలో భాగంగా కోటి కుటుంబాలకు కోటి రూపాయలు ఇచ్చే కార్యక్రమంపై ఐకెపి కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆంకాంక్షించినారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. నేటి నుండి అన్ని గ్రామాల్లో గ్రామ సమాఖ్యలో ఇందిరా మహిళ శక్తి విజయోత్సవ సంబరాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్ ఐకెపి ఎపిఎం పవన్ కుమార్ ఎంఈఓ ప్రభాకర్ రావు ఎంపీఓ గౌరీ రమేష్ ఎంపీడీవో శ్రీ దమ్మని రాము గారు మరియు వివిధ గ్రామాల వివోఏలు సీసీలు పాల్గొన్నారు

# డిగ్రీ సెకండ్ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**సూర్య కరీంనగర్**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం పాలిత), కరీంనగర్ లో 2024-25 విద్యాసంవత్సరానికి చెందిన ఉండర్ గ్రాడ్యుయేట్ (%ఖ+%) ద్వితీయ సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలను కళాశాల -ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి , శాతవాహన యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ డి.సురేష్ కుమార్ విడుదల చేయగా, కళాశాల పరీక్షల నియంత్రణాధికారి డా. జి. శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా అదనపు పరీక్షల నియంత్రణాధికారులు డా. రాజనీ దేవి, డా. కె.సతీష్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్లు డా. ఎన్. మనోజ్ కుమార్, డా. విద్య,%చీూ% కోఆర్డినేటర్ డా. మొగిలి గారు, సూపరింటెండెంట్ రామా రెడ్డి కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విభాగాల వారీగా ఉత్తీర్ణత శాతం బి.ఏ: 65.71%,బి.కాం: 71.05%,బి.ఎస్సి (భౌతిక శాస్త్ర విభాగం): 81.71%,బి.ఎస్సి (జీవ శాస్త్ర విభాగం): 57.87%,మొత్తం ఉత్తీర్ణత శాతం: 69.22%గా ఉన్నాయి విద్యార్థులు ఫలితాలను కళాశాల వెబ్సైటు లో చూడవచ్చు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల శ్రమకు ఇది ఫలితం అన్నారు. ఫలితాల ప్రాసెస్ లో సహకరించిన పరీక్షల విభాగానికి, అకడమిక్ టీం సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన డైరెక్టర్ (పా)

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని మంగళవారం సింగరేణి పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతం పొట్రూ తనిఖీ చేశారు. డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటి సారిగా ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ లో అవుట్ పెషంట్స్, ఇన్ పెషంట్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే గుండెకి సంబంధించిన కార్డియాక్ క్యాతిటరైజేషన్ ల్యాబొరేటరీ (క్యాత్ లాబ్) వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లోని మొత్తం వార్డులు తిరిగి తనిఖీ చేశారు హాస్పిటల్ లో జనరల్ సర్జన్, చెవి, ముక్కు, గొంతు డాక్టర్ల కొరత ఉన్నందున త్వరగా నియమిస్తామని తెలిపారు. అలాగే సింగరేణి హాస్పటల్ లో ఉన్నటువంటి ఆర్థో సర్జన్స్ చాలా బాగా ఆపరేషన్ లు చేస్తున్నందున ఆర్థో సంబంధించిన కేసులు ఇక్కడే చేయాలని ఆయన చెప్పారు. డైరెక్టర్ వెంట ఆర్జీ-1 ఏరియా జనరల్ డి.లలిత్ కుమార్, ఏసీఎంవో డాక్టర్ అంబిక, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం సివిల్ వరప్రసాద్, డీజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి పాల్గొన్నారు.



# తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ముగింపు

**- పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంగా , రాజన్న జోన్ IIIస్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభం కాగా మంగళవారం ముగిసినవి. ఈ డ్యూటీ మీట్ లో ప్రధానంగా ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. అవి సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, యాంటీ సబొటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్, పోలీస్ ఫోటోగ్రఫీ, పోలీస్ వీడియోగ్రఫీ. వీటిల్లో విజేతలుగా నిలిచిన వారిని ఎంపిక చేసి వరంగల్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ పోటీలకు పంపించనున్నారు.

**విభాగాల వారీగా డ్యూటీ మీట్ పోటీల్లో విజేతలు:**

1. సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో

ఫోరెన్సిక్ సైన్స్ వ్రాత పరీక్ష యందు.
కరీంనగర్ కమిషనరేట్ గంగాధర పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న వంశీకృష్ణ బంగారు పతకం సాధించగా, కామారెడ్డి జిల్లా గాంధారి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులకు వెండి పతకం రాగా, కరీంనగర్ పోలీస్ కమిషనర్ లోని కేశపట్నం పిఎస్ నందు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శేఖర్ రెడ్డి కాంస్య పతకం సాధించారు.

క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్రిమినల్ చట్టాలు విభాగం నందు
సిద్దిపేట కమీషనరేట్ లోని రాయపోల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రఘుపతి బంగారు పతకం సాధించిగా , కమీషనరేట్ లోని పోలీస్ స్టేషన్ జి నరేందర్ రెడ్డి వెండి పతకం, కామారెడ్డి జిల్లా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే విజయ్ కాంస్య పతకాలు సాధించారు.

మెడికల్ లీగల్ టెస్ట్.
కరీంనగర్ కమిషనరేట్ చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ బంగారు పతకం సాధించగా, సిద్దిపేట కమిషనర్ కు చెందిన ఎస్ఐ రఘుపతి వెండి పతకం, కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు చెందిన గంగాధర్ ఎస్సై వంశీకృష్ణ కాంస్య పతకాలను సాధించారు.

లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎగ్జిబిట్స్ పరీక్షలో.
కామారెడ్డి ఎస్సై ఆంజనేయులు కు బంగారు పతకం సాధించగా, కరీంనగర్ కమిషనరేట్ చెందిన ఎస్సై యూనస్ కు వెండి పతకం, మెదక్ జిల్లా ఎస్సై శంకర్ కాంస్య పథకాలను సాధించారు.

ఫింగర్ ప్రింట్ సైన్స్ నందు,
కరీంనగర్ కమిషనరేట్ కు చెందిన ఎస్ఐ యూనస్ గోల్డ్ మెడల్ సాధించగా, కామారెడ్డి జిల్లాకు చెందిన ఎస్ఐ ఆంజనేయులు సిల్వర్ మెడల్, కరీంనగర్ కమిషనరేట్ కు చెందిన ఎస్ఐ బి వంశీకృష్ణ బ్రాంజ్ మెడల్ సాధించారు.

క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ పరీక్షలో,
కామారెడ్డి జిల్లాకు చెందిన ఎస్సై ఆంజనేయులు బంగారు పతకం సాధించగా , కరీంనగర్ కమిషనర్ కు చెందిన ఎస్ఐ యూనస్ వెండి పతకం సాధించగా, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఎస్ఐ సిహెచ్ గణేష్ కాంస్య పతకాలను సాధించారు.

పోలీస్ పోర్ట్రైట్ పరీక్షల్లో,
రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ప్రసన్న కుమార్ గోల్డ్ మెడల్ సాధించగా, కామారెడ్డి జిల్లా కు చెందిన ఎస్ లక్ష్మీనారాయణ సిల్వర్ మెడల్ సాధించగా, మెదక్ జిల్లాకు చెందిన ఎండి అశ్వక్ బ్రాంజ్ మెడల్ సాధించారు .



2. యాంటీ సాబెటేజ్ చెక్ లో

గ్రౌండ్ సర్చ్ నందు,
కరీంనగర్ కమీషనరేట్ కు చెందిన వి సంతోష్ వి వెంకటేష్ పోలీస్ కానిస్టేబుల్ లో గోల్డ్ మెడల్ సాధించగా, మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఎస్ రవీందర్ జై నర్సింహులు సిల్వర్ మెడల్ సాధించారు.

రూమ్ సర్చ్ నందు.
రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్స్ అయిన ఎం శ్రవణ్ కుమార్ జి కిరణ్ కుమార్ లు బంగారు పతకం సాధించగా, కరీంనగర్ కమిషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుళ్ళు ఈ చంద్రమోహన్, బి కిరణ్ కుమార్ లు సిల్వర్ మెడల్ సాధించారు.

వెహికల్ సెర్చ్ నందు,
సిద్దిపేటకమీషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ అయిన బి శ్రీనివాస్ ఎం శంకర్ లకు గోల్డ్ మెడల్ రాగా, కామారెడ్డి జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ అయిన పి ఎల్లారెడ్డి రామచంద్రం లకు సిల్వర్ మెడల్ సాధించగా, కమిషనర్కు చెందిన ఎస్.ఎస్ శ్రీనివాస్, వి రాజులకు బ్రాంజ్ మెడల్స్ దక్కినవి.

యాక్సెస్ కంట్రోల్ నందు,
మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబులు ఎం దుర్గాప్రసాద్, కే సిద్ధిరాములు గోల్డ్ మెడల్ సాధించగా , కరీంనగర్ కమిషనరేటుకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ టి రమేష్, ఏ మహేష్ లకు సిల్వర్ మెడల్ రాగా, సిద్దిపేట కమిషనర్ కు చెందిన పోలీస్ కానిస్టేబుళ్లు ఎస్ఎస్ శ్రీకాంత్ లకు బ్రాంజ్ మెడల్ దక్కినవి.

3. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్.

ట్రాకింగ్ నందు,
సిద్దిపేట కమిషనరేటుకు చెందిన డాగ్ హ్యాండ్లర్, పోలీస్ కానిస్టేబుల్ జి శంకర్ కు గోల్డ్ మెడల్ సాధించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన డాగ్ హ్యాండ్లర్, పోలీస్ కానిస్టేబుల్ జి శ్రీనివాస్ సిల్వర్ మెడల్ సాధించాడు.

నార్కోటిక్ నందు,




సిద్దిపేట కమిషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ పి అజయ్ గోల్డ్ మెడల్ సాధించగా, కరీంనగర్ కమిషనరేట్ చెందిన ఏ శంకర్ సిల్వర్ మెడల్ సాధించగా, మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ వి శ్రావణ్ కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారు.

ఎక్స్ప్లోసివ్ నందు,
సిద్దిపేట కమీషనరేట్ కు చెందిన డాగ్ హ్యాండ్లర్ మరియు పోలీస్ కానిస్టేబుల్ అయిన పి వెంకటేష్ గోల్డ్ మెడల్ సాధించగా కే శ్రీకాంత్ లకు సిల్వర్ మెడల్ దక్కింది.

4. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్.

కంప్యూటర్ అవేర్నెస్ మరియు ఆబ్జెక్టివ్ టెస్ట్ నందు,
మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఎస్ సతీష్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించగా, కరీంనగర్ కమీషనరేటుకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఏం సతీష్ కుమార్ సిల్వర్ మెడల్, కామారెడ్డి జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఏ చిరంజీవి బ్రాంజ్ మెడల్ సాధించారు.

ఆఫీస్ ఆటోమేషన్ నందు,
సిద్దిపేట కమీషనరేట్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ యూ భాస్కర్ గోల్డ్ మెడల్ సాధించగా, కరీంనగర్ కమీషనరేట్ కు చెందిన జి అనిల్ కుమార్ సిల్వర్ మెడల్, మెదక్ జిల్లా ఐటీ సెల్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్ సతీష్ కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారు.

ప్రోగ్రామింగ్ ఎబిలిటీ నందు,
కరీంనగర్ కమిషనర్ కు చెందిన ఫోరెన్సిక్ ల్యాబ్ కానిస్టేబుల్ జి సంతోష్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించగా సిద్దిపేట కమిషనరేటు ఐటి సెల్ పోలీస్ కానిస్టేబుల్ పి రమేష్ సిల్వర్ మెడల్, కామారెడ్డి జిల్లా రాజంపేట పోలీల్ ఏ చిరంజీవి బ్రాంజ్ మెడల్ ను సాధించారు.

5. పోలీస్ ఫోటోగ్రఫీ విభాగం నందు,

మెదక్ జిల్లాకు చెందిన ఎం శ్రీధర్ గౌడ్ గోల్డ్ మెడల్ సాధించగా, మెదక్ జిల్లాకు చెందిన కే శ్రీధర్ సిల్వర్ మెడల్ సాధించగా, కరీంనగర్ కమిషనరేటుకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ మల్లేశం బ్రాంజ్ మెడల్స్ సాధించారు.

6. పోలీస్ వీడియోగ్రఫీ.

మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ శ్రీధర్ గౌడ్ గోల్డ్ మెడల్ సాధించగా, అదే జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ కే శ్రీధర్ సిల్వర్ మెడల్స్ ను సాధించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , అడిషనల్ డీసీపీ ఏ ఆర్ భీం రావు , ఏసీపీ లు విజయ్ కుమార్, వేణుగోపాల్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు లను ఉత్తమ పౌరులు గా తీర్చి దిద్ది- పేరెంట్స్ నమ్మకాన్ని నిలబెడుతము..

**సూర్యా బోయినపల్లి**

మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన ఈ సమావేశమున కు విద్యార్థుల తల్లి దండ్రుల నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల హెడ్మాస్టర్ కోను భూమయ్య తెలిపారు. తల్లి దండ్రులు మమ్ములను నమ్మి పాఠశాల కు పంపుతున్నారని విద్యార్థు లను ఉత్తమ పౌరులు గా తీర్చి దిద్ది పేరెంట్స్ నమ్మకాన్ని నిలబెడుతామని తెలియజేసారు. పేరెంట్స్ తరుపున కొందరు దాతలు విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ అందజేశారు.. వారికి పాఠశాల



యాజమాన్యం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిర స్థాయిగా వైఎస్ఆర్

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, చొప్పదండి**

దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు చొప్పదండిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వైస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. పేదలకు ఉచితంగా వైద్యం అందలని ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చరిత్ర సృష్టించారని, ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచి పోయారన్నారు. రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషి వెల కట్టలేనిదని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,నాయకులు గుర్రం రమేష్,కడారి శంకర్, తోడేటి డేవిడ్, మావురపు రాములు, గుంటి స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్ల స్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు పెరుకా శ్రీనివాస్,ఎమండ్ల రాజమల్లు, హన్మంతు రెడ్డి,పాలూరి ప్రసాద్,జహంగీర్,కోలపూరి శ్రీకాంత్,పెద్ది శ్రీనివాస్,చిల్ల శంకర్, కల్లేపెల్లి ప్రేంకుమార్, బండారి రాజేష్, సొమిడి శ్రీనివాస్,దొంత శ్రీధర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## Sc st వర్గాల వారిని పారిశ్రామికవేత్తలను చేయడమే లక్ష్యం

**-MSE DGM మూర్తి**

**సూర్య కరీంనగర్**



CGTMSE అవగాహన సదస్సు కరీంనగర్ లో జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ పథకాన్ని అమలు చేస్తుందని MSE DGM మూర్తి ముంబై అన్నారు. ఈ పథకం కింద రూపాయలు లక్ష నుండి మొదలు 10 కోట్ల వరకు ఎలాంటి గ్యారెంటీ లేకుండా రుణాలు అందించేలా ప్రధాని మోడీ సర్కార్ నిర్ణయం తీసుకుందని వివరించారు. ఆసక్తిగల వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు.లాభదాయకమైన వ్యాపార యూనిట్లను నెలకొల్పి పదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే శక్తిగా ఈ పథకం ఉంటుందని ఆయన అన్నారు ఈ అవగాహన సదస్సులో %వాణవీ% అంజనేయులు, అన్ని బ్యాంకులు, %ాణ ణ×జ% కరీంనగర్ జయంతి, %మీావీజు%మేనేజర్ దేవేందర్, %మీావీజు% అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ, %మీావీజు చీ+ూ% మస్తాన్ ఖాన్,మాజీ కార్పోరేటర్లు కుర్ర తిరుపతి, కంసాల శ్రీనివాస్,ఏదుల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఉద్యాన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి**

**సూర్య, చొప్పదండి**



రైతులు ఉద్యాన పంటలపై అవగాహన పెంచుకొని ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి పల్లె కమలాకర్ రెడ్డి పిలుపు ఇచ్చారు. చొప్పదండి గ్రామ రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఉద్యాన శాఖ పథకాల మీద రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ జిల్లా అధికారిపల్లె కమలాకర్ రెడ్డి హాజరై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయం పట్ల ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ పథకాలు, రాయితీల గురించి రైతులకు వివరించారు.ఉద్యాన శాఖ పథకాలైన 1)పండ్ల తోటల పెంపకం,2) కూరగాయల సాగు, 3) పూల సాగు,4)యాంత్రిక పరికరాలు,4) సూక్ష్మ నీటి సేద్యం,5) ఆయిల్ పామ్ సాగు ఈ పథకాలకు నగదు రూపం లో రాయితీలు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.పట్టా పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ జిరాక్స్,బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో వ్యవసాయ లేదా ఉద్యాన అధికారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ,చొప్పదండి డివిజన్ ఉద్యాన అధికారి రోహిత్ చింతల, మండల ఏఈ.ఓ లు ఫిల్డ్ ఆఫీసర్ వంశీ, రైతులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ అమలు - కార్మిక హక్కుల పై వేటు

**-దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి -జేపీసీ కన్వీనర్ కోట రవీందర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో లేబర్ కోడ్ అమలుతో కార్మిక హక్కుల పై వేటు పడుతుందని జేపీసీ కన్వీనర్, ఐఎన్టియుసి ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ లలో ప్రైవేట్ 'సి' -5 కంపెనీ లలో సింగరేణి కార్మిక యూనియన్ జేపీసీ ఆధ్వర్యంలో ఈ నెల 09 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయడంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా సి-5 కంపెనీ నందు జరిగిన మీటింగ్ లో జేపీసీ కన్వీనర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి తో పాటు ఎఐటియుసి సెక్రటరీ వైవీ రావు, సీఐటీయు బ్రాంచ్ సెక్రటరీ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్స్ లను అమలు చేయాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని




డిమాండ్ చేశారు. దీని వల్ల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అందే అవకాశం ఉండదు, కార్మికులు పొందే అలవెన్స్ కోత, పనిగంటలు రోజుకు 8 గంటలు అని చెపుతూనే 12 గంటలు చేయించుకోండి అని చట్టంలో తెలిపారు ఇట్టి పని వేళలు కార్మికుని ఆరోగ్యం, మానసిక పరిస్థితి పై ప్రభావం చూపుతుంది, బొగ్గు గనులను అమ్మకానికి పెట్టడం వల్ల సింగరేణికి కొత్త బ్లాక్ ఇవ్వడం లేదు ఇదేవిధంగా కొనసాగితే భవిష్యత్తులో కార్మికులు కట్టుబానిసలుగా మారుతారు రిజర్వేషన్ల పరంగా ఉద్యోగాలు ఉండవు ఇలాంటి అనేక కార్మికుల అంధకారం చేసే లేబర్ కోడ్ లనూ వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిచే పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునివ్వడం జరుగుతుందని, రేపు జరగబోయే సమ్మెలో దేశంలోని అన్ని రకాల సంస్థల కార్మికులు పాల్గొనడం జరుగుతుందన్నారు. కావున కార్మికులందరూ సమ్మె విచ్చిన్నానికి ప్రయత్నం చేయకుండా విజయవంతం చేయడం ద్వారా లేబర్ కోడ్స్ అమలు ప్రతిపాదనను తిప్పి కొట్టాలని కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక జేఏసీ పక్షాన పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటా

**- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- టీవీ9 రిపోర్టర్ గార్దాసు ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం తరపున 50 వేలు, స్వంతగా 20 ఆర్థిక సహాయం అందజేత**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల నియోజకవర్గనికి చెందిన టీవీ9 రిపోర్టర్ గార్దాసు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందిగా విషయం తెలుసుకున్న విప్ మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని, విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా 20 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పిల్లల పై చదువులకు అండగా ఉంటానని తెలిపారు. వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రసాద్ తల్లిదండ్రుల ఆరోగ్య చికిత్సకు ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్ గడ్డం నరసయ్య పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ, డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్, ప్రింట్ & ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు

**సూర్య - కథలాపూర్**

అపార భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, మహానేత డాక్టర్ వైయస్ఆర్ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర పి సి సి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య లు మాట్లాడుతూ 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య భూమిక పోషించి ముఖ్యమంత్రి పదవి భాద్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన చిత్ర పటం ముందు కేకు కట్ చేసిన ఆనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంధ్ర నారాయణరెడ్డి, చెదల సత్యనారాయణ, వెలిచాల సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు వేగ్యరపు శ్రీహరి, మండల కార్యవర్గ సభ్యుడు జవ్వాజి రవి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు లింగంగౌడ్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల సంతోష్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, పులి హరి ప్రసాద్, ఆఫీజ్, వర్ధినేని లింగారావు, ఆకుల శంకర్, బజాజ్ మహేష్, బోదాసు నర్సయ్య, మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**సూర్య జూలపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని తీసుకు వచ్చిందని డిపిఎం సంజీవ్ అన్నారు. వెలుగు దీప్తి మండల సమైక్య ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడంతో పాటు వడ్డీ రాయితీ సైతం మంజూరు చేస్తుందని, ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద బీమా, రుణ బీమా వర్తింపజేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వాహణ, చేపల పెంపకం, పెరిటి కోళ్ల పెంపకం, పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా యూనిఫామ్ తయారీ పాఠశాల మరమ్మత్తుల వంటి కార్యక్రమాలను కూడా చేపడుతుందని వివరించారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్క మహిళ ఐకెపి సంఘాల్లో చేరాలని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకాలను ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మ, సిసిలు మల్లేశం, శ్రీధర స్వామి, లక్ష్మి, జ్యోతి మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్**

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని, వాటిలో పాల్గొనేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని తద్వారా వారికి చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని, విజయం పట్ల ఆసక్తి కలుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు . కరీంనగర్లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి శిక్షణ ఇప్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తద్వారా వారికి వివిధ రంగాలలో ఆసక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అవగాహన ఉండాలని తద్వారా వారికి విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని, పోటీతత్వాన్ని పెంపొందించుకుంటారని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు చాలా ఆలోచింపచేసాయి. వేడుకలలో భాగంగా పలు పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తండాలలో సీతుల భవాని వేడుకలు

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలోని కలిగోట తాండ, రాజారాం తండాలో మంగళ వారం సితుల భవాని వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆచారం ప్రకారం సితుల భవానికి మొక్కులు చెల్లించుకుని సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫిషర్ మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు

### దేవాదాయ శాఖ అధికారి, అర్చకులపై

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఉద్యోగుల యూనియన్**

**సూర్య, వేములవాడ**



భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన పురుషోత్తపట్నం గ్రామంలోని దేవస్థాన భూములను పరిరక్షించేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి, అర్చకులు, సిబ్బందిపై జరిగిన దాడిని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ ఖండించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులపై ఇలా దాడులు జరగడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని, ఆలయ భూములను పరిరక్షిం చేందుకు కృషి చేస్తున్న అధికారులకు ఇదొక నిరుత్సాహకర పరిణామం అన్నారు. ఇటువంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వము తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వేములవాడ దేవస్థానం యూనియన్ డిమాండ్ చేశారు. ఆలయ భూములను పరిరక్షించేందుకు కార్యచరణలో ఉన్న ఉద్యోగులకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఏఈవోలు, పర్యవేక్షకులు, అర్చకులు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, వేద పండితులు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ మాకొద్దు

**- పెద్దల ఆనవాళ్లు పోతాయి...**

**- స్మశానాల కోసం కేటాయించిన స్థలం అలాగే ఉండాలి**

**- గ్రామస్థుల ఆందోళన**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవా పూర్ గ్రామంలో అప్పన్న పేట సహకార సొసైటీ ఆధ్వర్యంలో పీఎం కుసుం ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం సర్వే నం 1072 లో 4 ఎకరాల భూమి కేటాయించి జిల్లా కలెక్టర్ ఆర్డర్ జారీ చేశారు. ఆ స్థలం లో ఏళ్ల నాటి నుండి స్మశాన వాటికగా వాడుకుంటామని, పెద్దల ఆనవాళ్లు పోతాయని, ఆ సోలార్ పవర్ ప్లాంట్ మాకు వద్దని మంగళవారం గ్రామస్థులు ఆందోళన చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవ చూపి సోలార్ పవర్ ప్లాంట్ ను వేరొక స్థలం కు మార్చాలని డిమాండ్ చేశారు. లేని యెడల గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మర్కులక్ష్మణ్, అరుకుటి రామస్వామి, తాడిచెట్టి శ్రీకాంత్, అంత గిరి కొమురయ్య, గాండ్ల సదయ్య, కల్లేపల్లి అశోక్, మోదుంపల్లి శ్రావణ్, ఏనుగుల సదయ్య, కొడపత్రి శ్రీనివాస్, వాడ్నాల శంకర్, కోనేటి సదయ్య, దూలం సతీష్, అడప సతీష్, బొడ్డు శ్రీనివాస్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టరాదు

**సేంద్రియ ఎరువు తయారు చేసుకొని మొక్కలను ప్రతిపాదిత ప్రదేశములలో నాటించాలి**

**- మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్**

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామ పంచాయతీనీ మంగళవారం మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని ఆయన హెచ్చరించారు. సీషనల్ వ్యాదుల ప్రబలకుండా పారిశు ద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందినీ ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్లను పరిశీలించారు. నిరంతరం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలన్నారు. వైకుంఠధామం, నర్సరీని సందర్శించి మొక్కలను ప్రతిపాదిత ప్రదేశములలో నాటించాలన్నారు. మంచి నీటి వాటర్ ట్యాంకును పరిశీలించి, ట్యాంకును ఎప్పటికప్పుడూ శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలన్నారు. ప్రతి వార్డులలో ఫోగింగ్ మెషిన్ తో ఫాగింగ్ చేయించాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సి. హెచ్. ప్రేమలత, గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులను అరికట్టండి

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..

**సూర్య జమ్మికుంట**

నీరు నిల్వ ఉన్న దోమ తన అండాలను విడుదల చేసి దోమల పెరుగుదల చేస్తుందని, దానిని నివారించడానికి మున్సిపాలిటీ పరిధిలోని హరితనగర్ లో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆయిల్ బాల్స్ నీటిలో విడుదల చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఈ ఆయిల్ బాల్స్ దోమ గుడ్లను ఎదగకుండా పూర్తిగా నిర్మూలిస్తుందన్నారు. జూన్ 2నుండి ప్రారంభమైన 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి రోజు ఒక కార్యక్రమం చొప్పున




మున్సిపాలిటీ మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ప్లాట్లలో చెత్త చెదరలతో ఉన్నందున వారికి పలుమార్లు నోటీసులు ఇచ్చామని, వారి ప్లాట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలుమార్లు తెలిపామన్నారు. అయిన పట్టించుకోని వారి ప్లాట్లను మున్సిపల్ పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో మున్సిపల్ ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు తిరుగుతూ ఎక్కడైతే రోడ్లు, డ్రైన్ అవసరం ఉన్నాయో వాటి వివరాలు సేకరించారని, వాటిని డీఎంఏ దృష్టికి తీసుకెళ్లడం జరిగినట్లు ఆయన తెలిపారు. బహుశా ఇంకో 15-20 రోజులలో నిధులు మంజూరు కావొచ్చని, నిధులు మంజూరు కాగానే వార్డులలో అవసరమయ్యే పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ప్రజా ప్రతినిధులు సాయిని రవి, శ్రీపతి నరేష్, పిట్టల రమేష్, మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## పోయిన మొబైల్ ఫోన్ ను బాధితుడికి అప్పగించిన పోలీసులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ అరేపల్లి కి చెందిన సాయి కిరణ్ అను వ్యక్తి మార్చ్ 21 తేదీరోజు ఫోన్ అరేపల్లి నందు పోగొట్టుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా, రూరల్ పోలీసు సిబ్బంది అట్టి ఫోన్ ని %జజు×=% టెక్నాలజీ ద్వారా మహబూబాబాద్ లో ఉన్నది అని కనుక్కుని, ట్రేస్ చేసి, మంగళవారం నాడు రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి అట్టి ఫోన్ ను బాధిత సాయి కిరణ్ కి అప్పగించారు. ఇట్టి ఫోన్ ను ట్రేస్ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజ ని సీఐ అభినందించారు.

## అట్టహాసంగా వరదవెల్లిలో శ్రీరామ పాదుక పట్టాభిషేకం

### - దండుల తరలివచ్చిన మహిళలు

**సూర్య బోయినపల్లి..**



మండలం వరద వెల్లి లో గత 70 రోజులుగా రామాయణ ప్రవచనాలు జరుగుతున్నాయి ఇందులో భాగంగా చివరి రోజు శ్రీరామ పాదుక పట్టాభిషేక మహోత్సవం అట్టహాసంగా నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ భక్తిని చాటారు. శ్రీరామ పాదుకల ఊరేగింపులో ఊరు ఊరంతా మహిళలు తరలివచ్చి మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ స్థానిక హనుమాన్ దేవాలయం కు చేరుకొని ఆలయ ఆవరణలో పట్టాభిషేక క్రతువు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ఉద్యోగులు సమ్మెకు దూరంగా ఉండండి

### - ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో బుధవారం ఉద్యోగులు సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజరు నరేంద్ర సుధాకరరావు కోరారు. కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 9 న సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కావని అన్నారు. దీనిపై సంబంధిత కార్మికులకు అవగాహన కల్పించి సమ్మెకు దూరంగా ఉండాలని తెలియజేయాలన్నారు. సింగరేణి సంస్థ పరిధిలో సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకొనే అవకాశం ఉన్నందున సమ్మెకు దూరంగా ఉండాలని కార్మికులను కోరారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, జూలై, ఆగస్టు నెలల్లో వర్షాల ప్రభావం వలన ఉత్పత్తికి కొంత అంతరాయం కలుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. సమ్మెలో పాల్గొనడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లడమే కాకుండా, కార్మికులు కూడా వేతనాలు కోల్పోయి నష్టపోతారని అన్నారు. కావున కార్మికులు సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ, జంగేటి రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, చంద్రశేఖర్, సుదర్శనం, రాజేంద్ర కుమార్, కళ్యాణ చక్రవర్తి, షబ్బిరుద్దీన్, మేనేజర్లు కె.వి.రామారావు, పాపయ్య, డిపిఎం గుర్రం శ్రీహరి, సీనియర్ పిఓ రవిచంద్ర, వివిధ గనుల సంక్షేమాధికారులు, కాంట్రాక్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లా పండుగ

**సూర్య గంభీరావుపేట**



సీత్లా పండుగను గిరిజనులు మంగళవారం ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గంభీరావుపేట మండలంలోని పలు గిరిజన తండాలలో సీతల భవాని పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తండలలో నిర్వహించిన సీత్లా వేడుకల్లో భాగంగా గిరిజనులు గ్రామదేవలతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని, ప్రజలందరూ క్షేమంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజన బంజారాలు ప్రతి ఏట నిర్వహించే సాంప్రదాయ పండుగను వైభవంగా జరుపుకున్నారు.



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**సూర్య మంథని**

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులువోడ్నాల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, అజీమ్ ఖాన్, అయిలి ప్రసాద్ మాట్లాడుతూ, డాక్టర్ యాడుగురు సందింటి రాజశేఖర్ రెడ్డి ఉన్నత విద్యను అభ్యసించి ఐదు రూపాయలకే వైద్యాన్ని అందించి ప్రజాసేవను ప్రారంభించా రన్నారు.1983 లో మొదటిసారిగా శాసనసభకు ఎన్నికై మంత్రిగా బాధ్యతలు చేపట్టి, అనంతరం వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా, ప్రతిపక్ష నాయకునిగా పార్టీకి, ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు.2003లో పాదయాత్ర ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని తన పాదయాత్ర ద్వారా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి వారు ఎంతో కృషి చేశారన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రమాణం స్వీకారం రోజు మొదటి సంతకం రైతులకు ఉచిత కరెంటు ఫైల్ మీద సంతకం చేయడం జరిగిందన్నారు. సంక్షేమం అభివృద్ధి అంటే రాజశేఖర్ రెడ్డి అనే విధంగా వారు రైతులకు రుణమాఫీ, జలయజ్ఞం అనే పేరుతో ప్రాజెక్టులు రూపకల్పన చేసి సాగునీరు, తాగునీరు అందించి, ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా అనేక మందికి ఉచిత వైద్యాన్ని అందించారని తెలిపారు. వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారి సహాయ సహకారంతోటి శ్రీధర్ బాబు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగిందని, అలాగే మంథని ప్రాంతంలో అనేక విద్యాసంస్థలు,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## మారగోని రవి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**సూర్య మంథని**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురిలో సోమవారం సాయంత్రం 6 గంటలకు మారగోని తిరుమల డయాసిస్ తో చికిత్స పొందుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళవారం ఉదయం గంగాపురి లోని వారి కుటుంబాన్ని పరామర్శించి తిరుమల మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, ఆరేపల్లి కుమార్, పుప్పాల తిరుపతి, బడికెల శ్రీనివాస్, చిన్న శంకర్ గౌడ్, కాపు అనిల్ పటేల్, ఏగోలపు సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద 282 జీవో కాపీల దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కార్మికుల పని గంటలు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూలై 5వ తేదీన జారీ చేసిన 282 జీవోను వెంటనే రద్దు చేయాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ పెట్టుబడిదారులు,కార్పొరేట్ల లాభాల కోసం కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీలకి గురి చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని 10 గంటలుగా మార్చి జారీ చేసిన 282 జీవోను జారీ చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ ఆచరణలో మాత్రం బిజెపి అనుకూల విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న కనీస వేతన జీవోలను సవరించకుండా పని గంటలు పెంచుతూ జీవోను తీసుకువచ్చారని,దీనిని నిరసిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని కార్మిక వర్గ ప్రతిఘటనను ప్రభుత్వానికి తెలియజే యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య, సిఐటియు నాయకులు జిందం కమలాకర్, బాలయ్య,రాజయ్య,దేవరాజు,లక్ష్మి, మమత, పోచమల్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అతికం శ్రీనివాస్ గౌడ్ తండ్రి అతికం ఆగయ్య గౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగలి వెంకన్న గౌడ్, జిల్లా కార్యదర్శి బైరగోని నందు గౌడ్, మాజీ జడ్పీటీసీ గొట్టే రుక్మిణి,ప్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు,మాజీ సర్పంచ్ ముచ్చర్ల లచ్చుమ్మ,నాయకులు వీరవేని తిరుపతి యాదవ్, జగిడి బాపురెడ్డి,వెలిశాల శ్రీనివాస్,దేవరాజు, అసరి అంజయ్య, శివరాత్రి శ్రీను, డా.దేవదాస్, కుంట శ్రీనివాస్, ఎదురుగట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.